1
నవతెలంగాణ
ఆదిలాబాద్
బుధవారం | అక్టోబర్ 30, 2024 | www.navatelangana.com

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-లక్షెట్టిపేట

పట్టణంలోని లంబాడితండాకు చెందిన లకవత్ విజయేందర్(48) అనారోగ్యంతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ పి.సతీష్ తెలిపిన వివరాల ప్రకారం విజయేందర్ ఆరు నెలల నుండి కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. కుటుంబసభ్యులు ఆసుపత్రుల్లో చూపించి మందులు వాడినా నయం కాలేదు. మంగళవారం ఉదయం నుండి కడుపునొప్పి రావడంతో మందులు వేసుకున్నా తగ్గకపోవడంతో అవస్థ భరించలేక గదిలోకి వెళ్లి సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. మృతునికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.



ఆయూష్ ఆధ్వర్యంలో ఆయుర్వేద క్యాంప్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ధనత్రయోదశి రోజును జరుపుకుంటామని ఆయూష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. ధనవంతరి జయంతిని పురస్కరించుకొని ఆయూష్ ఆధ్వర్యంలో రిమ్స్ ఎదుట గల గణేష్ మందిర్‌లో ఆయుర్వేద ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. రోగులను పరీక్షించి ఉచితంగా ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. ఆయుర్వేదం కేవలం శారీరక ఆరోగ్యానికి మాత్రమే కాదు వ్యాధుల చికిత్సపై దృష్టి పెడుతుందని మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్ తెలిపారు. ఆయుర్వేదం మూడు ప్రధాన దోషాల సుత్రంపై ఆధారపడి ఉంటుందన్నారు. వాత, పిత్త, కఫం శరీరాన్ని సముతుల్యంగా ఉంచడంలో సహాయపడుతుందన్నారు. ప్రతి సంవత్సరం ధనవంతరీ జయంతి సందర్భంగా ఆయూష్ ఆధ్వర్యంలో ఉచిత క్యాంప్ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ వాణి, ఆలయ ప్రతినిధులు దశరథ్ పటేల్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మతం పేరుతో ప్రజల మధ్య ఘర్షణలు

- సంపన్నులకు రాయితీలు, పేదలపై భారాలు వేస్తున్న కేంద్రం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు టి.జ్యోతి

నవతెలంగాణ-నిర్మల్

మతం పేరుతో ప్రజల మధ్య ఘర్షణలు పెడుతున్న బీజేపీని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు టి .జ్యోతి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.అడివయ్య అన్నారు. మతోన్మాద విధానాలపై ఉద్యమం చేస్తామని తెలిపారు. టీఎన్జీఓ భవన్‌లో జరుగుతున్న సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభల్లో భాగంగా మంగళవారం ప్రతినిధుల సభ జరిగింది. దీన్ని ఉద్దేశించి వారు మాట్లాడారు. కేంద్రంలో 3వ సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ కార్పొరేట్ అనుకూల నయా ఉదారవాద విధానాలను అమలు చేయడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసిందన్నారు. భారతీయ న్యాయ సంహితలో సెక్షన్ 152 ప్రకారం దేశ పౌరులపై దేశ ద్రోహం ముద్ర వేయడానికి అవకాశం ఉందన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించి, ప్రతిపక్ష రాజకీయ నాయకులపై వేధింపులకు దిగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మైనారిటీ వ్యతిరేక చట్టాలను అమలులోకి తీసుకొస్తోందని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో ఎరువులపై సబ్సిడీ రూ.24,894 కోట్లు, ఆహార సబ్సిడీ రూ.7082 కోట్లు కోత విధించిందని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి నిధుల కోతను విధించి, పతకాన్ని రద్దు చేయడానికి మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. ఉపాధి కల్పనా ప్రోత్సాహం పేరుతో కార్పొరేట్ సంస్థలకు ప్రజల సంపదను దోచిపెడుతోందని, పేదలను మరింత పేదలుగా, సంపన్నులను మరింత సంపన్నులుగా మార్చడమే బీజేపీ విధానమని పేర్కొన్నారు. దేశంలో నిరుద్యోగం 9.2 శాతానికి చేరుకుందని, మహిళల్లో 18.5శాతం నిరుద్యోగులున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం దేశంలో నిరుద్యోగం తగ్గిందని ప్రచారం చేస్తూ నిరుద్యోగులను మభ్యపెడుతోందని తెలిపారు. ఒకే దేశం ఒకే ఎన్నిక జరపాలని కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలపడం రాజ్యాంగంలో ఉన్న సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం కల్గిస్తుందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం స్థానంలో నియంతృత్వ రాజ్యాన్ని స్థాపించడమే బీజేపీ లక్ష్యమని విమర్శించారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక ప్రతిపాదనకు, ధరల పెరుగుదలకు, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని, నిరుద్యోగం, ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా, మహిళలు, బాలికలపై జరుగుతున్న లైంగికదాడులను నిరోధించాలని నవంబర్‌లో దేశ వ్యాప్త ప్రచారోద్యమం నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హామీల అమలు నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలన్నారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ సుందరీకరణ వంటివి ప్రజలకు మేలు చేయలేవని అన్నారు. ప్రజాపాలనలో స్వీకరించిన 24.85 లక్షల దరఖాస్తులను ఎప్పుడు పరిష్కారం చేస్తారో ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆసరా పెన్షన్స్ పెంచుతామన్న హామీ ఎందుకు అమలు చేయడం లేదన్నారు. పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అనేక జిల్లాలో పేదలు గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఎందుకు ఇవ్వడం లేదన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వకుండా స్కిల్ యూనివర్సిటీ పెట్టడం ఎవరికి ఉపయోగమని ప్రశ్నించారు. గత ప్రభుత్వం లాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజా ఉద్యమలపై నిర్బంధం పెడుతోందని, రేవంత్‌రెడ్డి చెప్పిన ప్రజాపాలన మాటలకే పరిమితమా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ఉద్యమలు చేస్తామని హెచ్చరించారు. మహాసభల్లో జిల్లా కార్యదర్శి గౌతమ్‌కృష్ణ, జిల్లా దుర్గం నూతన్ కుమార్, కార్యదర్శివర్గ సభ్యులు బొమ్మెన సురేష్, బి.సుజాత, దాదారావు, జిల్లా కమిటీ సభ్యులు తొడసం శంభు, తిరుపతి, ఇప్ప లక్ష్మణ్, పట్టణ నాయకులు ఫసివుద్దీన్, దిగంబర్, పోశెట్టి, నాగెల్లి నర్సయ్య పాల్గొన్నారు.





కళోత్సవం, క్రాఫ్ట్ మేళాలో ముత్యంపల్లి విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని ముత్యంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి కళోత్సవంతో పాటు క్రాఫ్ట్ మేళలో సత్తా చాటారు. ఈ మేరకు మంగళవారం ముత్యంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం ఏర్పాటు చేసిన ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. అక్టోబర్ 16, 17వ తేదీల్లో మంచిర్యాలలోని సైన్స్ సెంటర్‌లో జరిగిన జిల్లా స్థాయి కళోత్సవాల్లో డ్రామా, ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్ అంశాలలో ప్రథమ స్థానాన్ని పొంది నవంబర్ 1, 2వ తేదీల్లో హైదరాబాద్ లోని సీసీఆర్టీలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. నాటిక ప్రదర్శనలో పదో తరగతి విద్యార్థులు ఎం.రమ, ఎం.లక్ష్మణ్, 9వ తరగతి విద్యార్థులు వి.విశ్వసూర్య, ఎస్కే అన్వర్, శివకుమార్, అలాగే ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్‌లో పదో తరగతి విద్యార్థులు నవనందుల బిందుప్రియ, గాజుల నరేందర్ ప్రథమ స్థానాన్ని పొందారు. వీరు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. దీంతో పాటు మంచిర్యాల సైన్స్ సెంటర్‌లో సెప్టెంబర్ 28న సైన్స్ జరిగిన వ్యర్థం నుంచి అర్థం అనే అంశంపై నిర్వహించిన క్రాఫ్ట్ మేళాలో పదో తరగతి విద్యార్థి ఎస్.బిందుప్రియ, 9వ తరగతి విద్యార్థి వి.విశ్వసూర్య ప్రథమ స్థానాన్ని పొంది సర్టిఫికెట్, రూ.3000 నగదు బహుమతి గెలుచుకున్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను గైడ్ టీచర్ బండ శాంకరి, జిల్లా విద్యాధికారి యాదయ్య, కళోత్సవాల కన్వీనర్ ఎ.సత్యనారాయణమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి వెంకటేశ్వర స్వామి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆటల జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్‌ను ఆటల జిల్లాగా తీర్చిదిద్దేదుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ గోడం నగేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల స్పోర్ట్స్, యూత్ ఆఫెర్స్‌లో సభ్యుడిగా ఎంపీని నియమించడంతో మంగళవారం ఆయా క్రీడ సంఘాల నాయకులు సన్మానించారు. ఆయన నివాసంలో శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఎంపీ సత్కరించి రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్పోర్ట్స్ అండ్ యూత్ అఫెర్స్‌లో సభ్యుడిగా తనను నియమించిందన్నారు. జిల్లాలో క్రీడలను మరింత ప్రోత్సహించేలా కృషి చేస్తానన్నారు. ఖేలో ఇండియాలో ఆదిలాబాద్ ఎంపికైందని, హాకీ సింథటిక్ మ్యాట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అదే విధంగా స్టేడియంలో క్రీడాకారులకు సౌకర్యాలు, వసతులు, క్రీడ సామాగ్రిని అందించేలా కృషి చేస్తానని తెలిపారు. జిల్లాను ఆటల జిల్లాగా తయారు చేయడం తన లక్ష్యమని, క్రీడా సంఘాల ప్రతినిధులు సహకారం అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి పార్థసారథి, ఆయా సంఘాల ప్రతినిధులు బాలూరి గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్రపాల్, రఘుపతి, నడిమెల హరిచరణ్, ఎస్ఎస్ కార్యదర్శి కాంతారావ్, స్వామి, రాకేష్, జ్యోతి పాల్గొన్నారు.

పెరిగిన రిటైర్డ్ కార్మికుల పెన్షన్



నవతెలంగాణ-జైపూర్

11వ వేజ్‌బోర్డ్ ద్వారా రిటైర్డ్ సింగరేణి కార్మికుల పెన్షన్ పెరుగుతోంది. ఇందుకు సంబంధించిన పెన్షన్ పెంపు బకాయిలు త్వరలో చెల్లించడానికి యాజమాన్యం నిర్ణయించుకుంది. పెన్షన్ పెంపుకు కృషి చేసిన నాయకత్వానికి సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. రిటైర్డ్ కార్మికులు తీవ్రమైన నిరాశకు గురవుతున్న సందర్భంలో ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య కలిశామని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందర్ వేణుమాధవ్ తెలిపారు. ఈ క్రమంలో సీఎంపీఎఫ్ అధికారులు సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా క్లెయిమ్స్ చెల్లించడానికి అంగీకరించారని సీతారామయ్య తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. సింగరేణి అధికారులు వెంటనే మిగతా వారికి సంబంధించిన వివరాలు సీఎంపీఎఫ్ కార్యాలయానికి పంపించి పెన్షన్ రీవైస్‌కు సహకరించాలని కోరారు. జాప్యం పట్ల స్పందించిన ఏఐటీయూసీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్డీఓగా శ్రీనివాస్‌రావు బాధ్యతలు



నస్పూర్ : మంచిర్యాల ఆర్‌డీఓగా జి.శ్రీనివాస్‌రావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ కుమార్ దీపక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

పులి గాండ్రింపు...ఆందోళనలో ప్రజలు

- గొర్రెల మందపై దాడి, రెండు గొర్లు మృతి
- వారం రోజులుగా మండలంలో పులి సంచారం
- జంకుతున్న జనం

నవతెలంగాణ-హాజీపూర్

మండలంలో వారం రోజులుగా పులి గాండ్రిస్తోంది. అక్కడక్కడ పశువులపై దాడులు చేస్తూ ప్రజలను బెంబేలెత్తిస్తోంది. దీంతో 'వామ్మో పులి' అంటూ జనాలు జంకుతున్నారు. అధికారులు మాత్రం మొన్న పెద్ద పులి అని నేడు చిరుత అంటూ కొట్టిపారేస్తున్నారు. పులి దాడిలో చనిపోయిన జీవలకు మాత్రం పరిహారం రాదంటున్నారు.

గొర్రెల మందపై దాడి

మండలంలోని బుగ్గ గట్టు సమీపంలోని మామిడి తోటల ప్రాంతంలో గొర్రెల మందపై సోమవారం రాత్రి పులి దాడి చేసింది. ఓ గొర్రెను చంపి కొంత భాగం అక్కడే తినేసింది. మరో గొర్రె పిల్లను నోట కరచుకుని సమీపంలోని అడవిలోకి వెళ్లింది. అది చూసి భయాందోళనకు గురైన గొర్రెల కాపరులు దుప్పట్లు అడ్డుపెట్టుకొని ఓ పక్కన దాక్కొని ప్రాణాలు కాపాడుకున్నారు. మూడు రోజులుగా ఆ ప్రాంతంలో పులి గండ్రిస్తోందని స్థానిక రైతుకు అంటున్నారు. సోమవారం రాత్రి కూడా గొర్రెల మందపై దాడి



అనంతరం కొన్ని గంటల పాటు పులి గాండ్రించినట్లు చెబుతున్నారు. గొర్రెల మందపై దాసి చేసింది పులి అని గొర్రెల కాపరులు చెబుతుంటే అధికారులు మాత్రం అది పెద్ద చిరుత అయి ఉండవచ్చని పేర్కొంటున్నారు. రెండు రోజుల క్రితం ఇదే ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తోందని సమీప గ్రామాల్లో డప్పు చాటింపు చేసిన ఫారెస్ట్ అధికారులు ఇప్పుడేమో పెద్దపులి కాదు చిరుత అంటూ పొంతన లేని సమాధానాలు చెబుతున్నారు.

ప్రాణం అరచేతిలో పెట్టుకున్న..: మెరుగు శ్రీనివాస్, తిమ్మాపూర్ గొర్రెల కాపరి



మా గొర్రెల మందపై పులి దాడి చేసింది. ఓ గొర్రెను చంపి రక్తం తాగి కొంత భాగం తిన్నది. దాని పిల్లను నోట కరుచుకొని అడవిలోకి వెళ్లింది. అది చూసి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని దుప్పట్లు కప్పుకొని ప్రాణాలు కాపాడుకున్నం. పులి దాడిలో చనిపోయిన గొర్రెల విలువ రూ.20వేల వరకు ఉంటుంది. ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలి.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా



నవతెలంగాణ-మంచిర్యాల

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఐబీ చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దాగం శ్రీకాంత్, అభినవ్ మాట్లాడారు. రాష్ట్రంలో రూ.8,300కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దీని వల్ల పేద మధ్య తరగతి విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ కళాశాలలో చదువుకునే విద్యార్థులు పైచదువులకు వెళ్లాలంటే కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజు రీయిబంర్స్‌మెంట్ రాని కారణంగా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని తెలిపారు. దీంతో పేద విద్యార్థులు డబ్బులు చెల్లించలేక, పైచదువులు చదువుకోలేక విద్యను మధ్యలో ఆపేసే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ధర్నాలో సంఘం జిల్లా నాయకులు ఆకాంక్ష, హరిప్రియ, వెంకటేష్, రాంచరణ్, సతీష్, జూనియర్, డిగ్రీ కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

స్నేహపూరిత వాతావరణంలో ఆటలు ఆడుకోవాలి



నవతెలంగాణ-లక్షెట్టిపేట

స్నేహపూరిత వాతావరణంలో ఆటలు ఆడుకున్నప్పుడే ఆరోగ్యకరమైన పోటీ ఉంటుందని డిసిఓ శ్రీధర్, చెన్నూర్ మహాత్మ జ్యోతిబాపూలే కళాశాల ప్రత్యేక అధికారి కేవీఎం ప్రకాష్‌రావు అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల కళాశాల, పాఠశాలలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న అండర్-14, అండర్-19 అథ్లెటిక్ ఎంపిక పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. ఓటమే గెలుపుకు నాంది అన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్క క్రీడాకారుడు గుర్తుంచుకోవాలన్నారు. క్రీడాకారులు ఎప్పుడు కూడా ద్వేషపూరిత వాతావరణంలో క్రీడలు ఆడ వద్దన్నారు. ఓడిపోయినంత మాత్రాన నిరాశ పడవద్దని, మళ్లీ కఠిన సాధన చేసినట్లయితే విజయం తప్పక లభిస్తుందని తెలిపారు. విద్యార్థులు విద్యకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో అదేవిధంగా క్రీడలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అండర్-14 విభాగంలో చెన్నూర్ ప్రథమ స్థానం, అండర్-19 విభాగంలో లక్షెటిపేట విద్యార్థులు ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. గెలుపొందిన క్రీడాకారులను అభినందించి పతకాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రోనాల్డ్ కిరణ్, ఏటీపీ సాగర్, బిడబ్ల్యు స్వప్నకుమారి, ఉపాధ్యాయులు, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

గ్రామీణులకు మెరుగైన వైద్యం అందిస్తాం : ఎమ్మెల్యే బొజ్జు

- అదనపు గదులు, ప్రజారోగ్య కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-పెంబి

మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రూ.1కోటి50లక్షలతో నిర్మించిన పీహెచ్‌సీతో పాటు రూ.1.20లక్షలతో నిర్మించిన జడ్పీఎస్ఎస్ అదనపు తరగతి గదులను ఎంపీ గోడం నగేష్, కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లకు సూచనలు చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. ఈ ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో మాట్లాడి వైద్యులను నియమించేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఫారెస్ట్ అధికారులు ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. వన్యప్రాణులతో పాటు మనుషులు నివాసయోగ్యంగా ఉండే ప్రాంతాలలో ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల కొరత లేకుండా జిల్లా విద్యాధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ప్రహరీ గోడ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రవీందర్‌రెడ్డి, వైద్యాధికారి, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
బుధవారం | అక్టోబర్ 30, 2024 | www.navatelangana.com

పేదలకు అండగా ప్రభుత్వం : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

నవతెలంగాణ-ఖానాపూర్



పేద ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం ఖానాపూర్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో 47 కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను, లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. పేదింటి ఆడపడుచుల పెండ్లికి అయ్యే ఖర్చును ప్రభుత్వం రూ.1లక్షను అందజేస్తుందని తెలిపారు. పేద కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో దోహద పడుతుందన్నారు. త్వరలో రూ.లక్షతో పాటు తులం బంగారం అందిస్తామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే ఆడపడుచులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని తెలిపారు. రూ.500కే గ్యాస్ అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవం

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్



ధన్వంతరి జయంతి, 9వ అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని మంగళవారం సోఫీ నగర్‌లోని తెలంగాణ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాలలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించి, విద్యార్థినులకు, కళాశాల సిబ్బందికి డాక్టర్ గంగాదాస్ పరీక్షించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జె.గంగాదాస్, డాక్టర్ సంధ్యారాణి, డి.ఫణిందర్ ఫార్మసిస్ట్ , డి. శ్రవణ్ కుమార్, డి.నవీన్ ఆయుష్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

నిర్మల్ ఆర్టీసీ డిపోలో గ్రాండ్ హెల్త్ చెకప్ క్యాంపు



నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

ఈనెల 24 నుంచి 29 వరకు నిర్మల్ డిపోలో డిపోమేనేజర్ ప్రతిమారెడ్డి ఆధ్వర్యంలో నిర్మల్ డిపో ఉద్యోగుల భాగస్వామ్యులకు హెల్త్ చెకప్‌లు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ఆర్టీసీ ఆదిలాబాద్ రీజియన్ రీజినల్ మేనేజర్ శ్రీ సొలొమాన్ సందర్శించారు. ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబ సభ్యులను యోగ క్షేమాలను అడిగి తెలుసుకొన్నారు. మీరు ఆరోగ్యంగా ఉంటేనే మీ వాళ్ల ఆరోగ్యంగా ఉంటారు. వారు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. అందుకోసమే ఉద్యోగుల భాగస్వామ్యులకు ఆరోగ్య పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. అందుకోసమే మీరు ఆరోగ్యంగా ఉండండి. మీ భాగస్వామ్యుల ఆరోగ్యం కాపాడండని అన్నారు. వారిని హెల్తీగా ఉంటూ డ్యూటీ చేయనీయాలని అన్నారు. సంస్థ ఆరోగ్య పరిస్థితులను కాపాడుకుందాం ఆరోగ్యంగా డ్యూటీలు చేద్దామని, ఆయన సూచించారు. కార్యక్రమంలో డిపోమేనేజర్ ప్రతిమారెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్, ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన కనబర్చాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్



వచ్చే జనవరి ఇంటర్ సొసైటి పోటీల్లో క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన కనబర్చి మెడల్స్ సాధించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆకాంక్షించారు. మూడు రోజులుగా పట్టణంలోని ఎంజేపీ బాలికల గురుకుల కళాశాలలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి అండర్ 14, 17 క్రీడోత్సవాల ముగింపును మంగళవారం నిర్వహించారు. దీనికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై గెలుపొందిన జట్లకు మెమెంటోలు అందించారు. ముందుగా కలెక్టర్ బ్యాండ్ మేళా మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం సరస్వతితో పాటు మహనీయుల చిత్రపటాలకు పూజలు చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని 13 పాఠశాలల విద్యార్థులు కలెక్టర్‌కు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ మహాత్మ జ్యోతిపూలే గురుకులాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లో రాణించడం హర్షణీయమన్నారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు జోనల్, రాష్ట్ర స్థాయిలో పాటు ఇంటర్ నేషనల్ పోటీల్లో కూడా ప్రతిభ చాటాలన్నారు. ఆ దిశగా విద్యార్థులకు తయారు చేసేలా పీఈటీలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఆటల ద్వారా శారీరక, మానసికంగా ఉత్సహంగా ఉంటామన్నారు. దాని కారణంగా చదవుల్లో కూడా రాణిస్తారన్నారు. బాగా చదివి డాక్టర్, లాయర్, ఐపీఎస్, ఐఏఎస్, ఉద్యోగాలు సంపాదించాలని అన్నారు. విద్యార్థులు ఆటలు, చదువుతో పాటు పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వ్యక్తిగతం, పరిసరాల పరిశుభ్రత పాటిస్తు రోగాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఇంటర్ సొసైటి పోటీలకు మూడు నెలల సమయం ఉందని, ఇప్పటి నుంచే సాధనలు మరింత ముమ్మరం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్సీఓ గోపిచంద్, గురుకులం ప్రిన్సిపల్ కీర్తి, రంగన్న, సంగీత 13 పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ కళాశాలను సందర్శించిన న్యాక్ బృందం

- వసతులు, సౌకర్యాల పరిశీలన
- రెండు రోజుల పాటు పర్యటించి నివేదిక సేకరణ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ పురుషుల డిగ్రీ కళాశాల బోథ్‌ను న్యాక్ బృందం సందర్శించింది. దేశవ్యాప్తంగా కళాశాలలో నాణ్యత ప్రమాణాలపై ఇచ్చే గుర్తింపు ప్రక్రియలో భాగంగా న్యాక్ బృందం రెండు రోజుల పాటు కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా బోధన పద్ధతులు సౌకర్యాలను, వసతులను పరిశీలించారు. కళాశాలలోని విద్య ప్రమాణాలు ఎలా ఉన్నాయో పరిశీలించి వివిధ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. నాణ్యత ప్రమాణాల ఆధారంగా గ్రేడ్లు కేటాయించేందుకు నివేదికను స్టీల్ కవర్లో బెంగళూరులోని న్యాక్ కేంద్రానికి పంపారని, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీప్రసన్న తెలిపారు. న్యాక్ బృందంలో ప్రొఫెసర్ ప్రతాప్‌జ్యోతి, హ్యాండిక్యూ వైస్ ఛాన్సలర్ గౌహతి యూనివర్సిటీ అస్సాం, ప్రొఫెసర్ జయరాజ్ ఆమీన్ మంగళూరు యూనివర్సిటీ, ప్రొఫెసర్ లక్ష్మణ్ పుణె కళాశాల, గురుకుల సంక్షేమ విద్యా సంస్థ నుంచి ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ సతీష్‌గౌడ్, కళాశాల అధ్యాపకులు ఉన్నారు.

మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచార పోస్టర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో మంగళవారం మాదకద్రవ్యాల వినియోగం పరిణామాల గురించి అవగాహన కల్పించారు. ముందుగా మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచార పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అతీక్ బేగం మాట్లాడుతూ విద్యార్థుల విద్యా పనితీరు, మానసిక ఆరోగ్యం మొత్తం శ్రేయస్సును ఎలా ప్రభావితం చేస్తుందో వివరించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ డా. కోటయ్య శారీరక మానసిక ఆరోగ్యంపై స్వల్పకాలిక దీర్ఘకాలిక ప్రభావాలను వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం అక్రమ రవాణాను అరికట్టడానికి ఏర్పాటు చేసిన చట్టాలలో వివరించిన శిక్షలను వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రఘు గణపతి, కృనాల్, గోపాల్, బోధన సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే పంట అమ్ముకోవాలి

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

నవతెలంగాణ-కడెం

రైతులు తమ వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మండలంలోని కొండుకూర్ పీఏసీఎస్, పాండ్వాపూర్, లక్ష్మీపూర్ ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారుల నమ్మొద్దన్నారు. తూకం విషయంలో ఎవరైన రైతులకు మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు. కాంగ్రెస్ గతంలో ఇచ్చిన హామీని నెరవేరుస్తుందని వారన్నారు. సన్నవడ్లపై రూ.500 త్వరలో రైతులకు అందిస్తామని తెలిపారు. రైతుల పక్షపాతి కాంగ్రెస్ అని పేర్కొన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పీఏసీఎస్ చైర్మెన్ శైలజ రమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్, నిర్మల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొద్దుటూరి సతీష్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తారి శంకర్, సింగల్ విండో డైరెక్టర్‌లు గొల్ల వెంకటేష్, పడిగెల భూషణ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రమేష్ వర్మ, కడెం పట్టణాధ్యక్షులు వాజీద్‌ఖాన్, ఖానాపూర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రెంకాల శ్రీనివాస్, మండల మైనార్టీ అధ్యక్షులు బబ్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాళ్లపెల్లి రమేష్, మల్లయ్య, ప్రతాప్, రాజశేఖర్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఖానాపూర్ : ఖానాపూర్ మార్కెట్ యార్డుతో పాటు సత్తెనపల్లి గ్రామంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ రైతుల పక్షపాతి అని అన్నారు. త్వరలో ప్రభుత్వం సన్నరకాలకు రూ.500ల బోనస్ ఇవ్వబోతుంటుందని తెలిపారు. రైతులు దళారులను నమ్మొద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల వద్దే తమ పంటలను అమ్ముకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ పీఏసీఎస్ చైర్మెన్ ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, సత్తెనపల్లి పీఏసీఎస్ చైర్మెన్ ఆమంద శ్రీనివాస్, సత్తెనపల్లి, ఖానాపూర్ పీఏసీఎస్ సీఈఓలు తూప్రాన్ శ్రీనివాస్, భూమి ఆశన్న, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



కడెం



ఖానాపూర్

పెండింగ్ స్కాలర్‌షిప్‌లను చెల్లించాలి



నవతెలంగాణ-సిరికొండ

గత ఆరు సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్‌లను విడుదల చేయాలని కోరుతూ మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ సభ్యులు కుంరం దీపక్ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయంలో ఉన్నప్పటి నుంచి ఆరు సంవత్సరాలుగా విద్యార్థులకు స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు చాలా నష్టపోయారని అన్నారు. కొన్ని ప్రయివేట్ విద్యాసంస్థలు స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉండటం వల్ల సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, ఫీజు మొత్తం చెల్లించిన తర్వాతనే సర్టిఫికెట్లు ఇస్తున్నారని దీంతో విద్యార్థులు చాలా వరకు నష్టపోయారని తెలిపారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూడాలని ఎమ్మెల్యేని కోరారు.

ఉత్సాహంగా యోగాసన ఎంపిక పోటీలు




నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాసన ఎంపిక పోటీలు ఉత్సాహంగా సాగాయి. మంగళవారం స్టేడియంలో అండర్-14, 17 బాలబాలికల ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు సుమారుగా 80 మంది క్రీడాకారులు ఎన్రోల్ చేసుకున్నారు. జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని, నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగే జోనల్‌స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు. కార్యక్రమంలో పోటీల నిర్వాహకులు రేణుక, సంతోష్, చరణ్ పాల్గొన్నారు.

సీసీఐ కమర్షియల్ పర్చేస్‌తో రైతులకు గిట్టుబాటు ధర

- సీసీఐ డిప్యూటి జీఎంకు జోగు రామన్న వినతి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన సీసీఐ కమర్షియల్ పర్చేస్‌లో వస్తే రైతులకు గిట్టుబాటు ధరల లభిస్తుందని, మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. మంగళవారం పత్తికి మద్దతు ధర పెంచాలని కోరుతూ సీసీఐ డిప్యూటి జీఎం ఆధ్యా మిశ్రాను కలిసి వినతిపత్రం అందించారు. పలు విషయాలపై చర్చించి గుజారాత్ పత్తికంటే ఆదిలాబాద్ పత్తి ఎందులో తక్కువగా ఉందని అడిగారు. ఇక్కడ తక్కువ ధర పెట్టడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయమై సీసీఐ ఎండీతో ఫోన్లో మాట్లాడి సమస్యను విన్నవించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న మాట్లాడుతూ ఈనెల 25న పత్తి కొనుగోళ్లు ప్రారంభమయ్యయని, అదే రోజు ఎమ్మెల్యే రాత్రి అధికారులు, వ్యాపారులతో కలిసి చేసి ధర నిర్ణయించి ప్రకటించారన్నారు. ఒక పక్క రైతులు, బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేస్తున్న పట్టించుకోలేదన్నారు. వ్యాపారులతో కుమ్మక్కై గూడుగోన చేశారన్నారు. పత్తి కొనుగోళ్లు ఉంటాయని తెలిసి ఎమ్మెల్యే పార్టీకి మిటింగ్ వెళ్లారన్నారు. పార్టీ మిటింగ్‌కు హాజరు కావాలి కానీ రైతులను మర్చిపోవడం సరికాదన్నారు. గతంలో తాము కూడా అధికారులు, రైతులు, వ్యాపారులతో సమావేశం నిర్వహించి ధర నిర్ణయించిన తరువాత కొనుగోళ్లు ప్రారంభించామన్నారు. సీసీఐ కూడా కేంద్ర ప్రభుత్వం ఆదేశాలున్నాయని చెబుతున్నారన్నారు. ఒక రాష్ట్రంలో ఓ ధర తెలంగాణలో మరో ధర ఇవ్వడం సరికాదన్నారు. ఆదిలాబాద్ పత్తికి మంచి డిమాండ్ ఉందని, మద్దతు ధర పెంచాలని కోరారు.. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి విన్నవించి, ధర పెంచడంలో ఒత్తిడి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రోకండ్ల రమేష్, నర్సింగ్, ప్రహ్లద్, జగదీష్ ఉన్నారు.

బాధ్యతలు స్వీకరించిన నూతన కమిషనర్

- పారిశుధ్య నిర్వహణకు చర్యలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు అన్నారు. నిర్మల్ నుంచి బదిలీపై వచ్చిన ఆయన మంగళవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చాలు అందించి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ సీవీఎన్ రాజు మాట్లాడుతూ పట్టణ పరిస్థితులపై తనకు అవగాహన ఉందన్నారు. అధికారుల సూచనలతో ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంతో పాటు పారిశుధ్య నిర్వహణకు చర్యలు తీసుకుంటామన్నారు.

జిల్లా సాధికారత కమిటీ సమావేశం

- పాల్గొన్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నవతెలంగాణ-నిర్మల్

జిల్లా సాధికారత కమిటీ సమావేశాని మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని జైళ్లలో వివిధ కేసుల్లో శిక్షను అనుభవిస్తున్నారని అన్నారు. వారికి బెయిల్ పొందడానికి అర్హత ఉన్నప్పటికీ, బెయిల్‌కు సంబంధించిన పూచీకత్తు చెల్లించే ఆర్థిక స్తోమత లేని ఖైదీల కుటుంబ సభ్యులకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా సాధికారత కమిటీ సెక్రటరీ జి.రాధిక, డీఎస్పీ గంగారెడ్డి, జిల్లా జైలు సూపరింటెండెంట్ సీహెచ్ చిరంజీవి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసీ గూడాల్లో దండారీ ఉత్సవాల సందడి

- వేడుకలకు హాజరైన కంది శ్రీనివాస్‌రెడ్డి
- ఆదివాసులకు దుస్తుల పంపిణీ



నవతెలంగాణ-బేల

దీపావళి పండగ సందర్భంగా ఆదివాసీ గూడాల్లో జరిగే దండారి ఉత్సవాలలో మంగళవారం కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌ఛార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. మండలం బాదీ గ్రామ పంచాయతి పరిధిలోని మల్కుగూడ, వాడగూడ, అనంతరం దేవుజీ గూడ, రంభం, పోనాలా, చాంద్‌పల్లి, చప్రాల, పిట్‌గావ్(జి), గణేష్‌పూర్, సదల్‌పూర్ పల్లెలను సందర్శించారు. ఆదివాసులు వారి సాంప్రదాయ గుస్సాడీ నృత్యాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆదివాసులతో కలిసి కంది శ్రీనివాస్‌రెడ్డి వారి సాంప్రదాయ నృత్యంలో పాల్గొన్నారు. అనంతరం వారందరికి పండగ శుభాకాంక్షలు తెలిపి దుస్తులు పంపిణీ చేశారు. దండారీ దీక్ష చేస్తున్న ఆదివాసులకు కొత్త బట్టలు పెట్టి వారి ఆశీర్వాదం, వారు పూజించే ఆదివాసీ దేవతల ఆశీర్వాదం తీసుకున్నారు. తను ఓడిపోయినా నిత్యం ప్రజల్లోనే ఉంటానని అందుకే ఈ ఉత్సవాలలో పాల్గొనేందుకు వచ్చానని అన్నారు. ఈ కార్యక్రమంలో జైనథ్, బేల మార్కెట్ కమిటీ చైర్మెన్ అల్లూరి అశోక్‌రెడ్డి, వైస్ చైర్మెన్ విలాస్ సావాపురే, మాజీ జెడ్పీటీసీ రాందాస్ నాక్లే, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ వామన్ వాంఖడే, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంజయ్ గుండావార్, సుదాంరెడ్డి, యూత్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ సామ రూపేష్‌రెడ్డి, ఎస్టీ సెల్ మండలాధ్యక్షులు మడావి చంద్రకాంత్, శంకర్ బొక్రె పాల్గొన్నారు.

నియోజకవర్గ ఇన్‌చార్జిగా గెడం శివకృష్ణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణానికి చెందిన బీజేపీ గిరిజన మోర్చా పార్లమెంట్ కన్వీనర్ గెడం శివకృష్ణను ఆదిలాబాద్ నియోజకవర్గ గిరిజన మోర్చా క్రియాశీలక సభ్యత్వ నమోదు ఇన్‌ఛార్జ్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియోజకవర్గ సభ్యత్వ ఇన్‌చార్జీగా నియమించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు పేర్కొన్నారు. అలాగే సభ్యత్వ నమోదు ద్వారా ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగరేలా చేస్తానన్నారు.

బీసీ నవ సంఘర్షణ సమితి జిల్లా కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-నేరడిగొండ

ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసిన నవ సంఘర్షణ సమితి సమావేశంలో నాయకులు ఆప్కా గజేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో జిల్లా అధ్యక్షులుగా మండలం కుంటాల గ్రామానికి చెందిన గట్టు నారాయణ, ఉపాధ్యక్షులు కుమారి గ్రామానికి చెందిన మందుల రమేష్, ప్రధాన కార్యదర్శి ఆడెపు రమేష్, కార్యదర్శి దాసోజు కిరణ్, సభ్యులు లక్ష్మణ్‌చారి, రమేష్, రాజు, ధోని జ్యోతి, ప్రధాన కార్యదర్శిగా పద్మల ఎన్నుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కుమురంభీం ఆసిఫాబాద్

బుధవారం | అక్టోబర్ 30, 2024 | www.navatelangana.com

విద్యార్థి చదువుకు ఎస్సై చేయూత

నవతెలంగాణ-పెంచికల్‌పేట్



మండలంలోని బొంబాయిగూడ గ్రామంలో బడి మానేసిన రౌతు సిద్దు అనే బాలుడిని వారం రోజుల క్రితం సామాజిక కార్యకర్త చప్పిడి.ప్రకాశ్ పాఠశాలలో చేర్పించారు. బాలుడి పరిస్థితి గురించి ఎస్సై. కొమురయ్యకు వివరించగా వెంటనే పాఠశాలను సందర్శించి విద్యార్థికి కావాల్సిన స్కూల్ బ్యాగ్‌తో పాటు సంవత్సరానికి సరిపడా నోట్ బుక్స్, పెన్నులు, విద్య సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చదువుకునే వయసులో విద్యకు దూరం కాకుండా బుద్ధిగా చదువుకోవాలి, బడి మానేసిన విద్యార్థులు ఎవరైనా ఉంటే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అహల్య, గ్రామ పెద్దలు చౌదరి గుండయ్య పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం ఉద్యమించాలి

నవతెలంగాణ-రెబ్బెన

కార్మికుల హక్కుల కోసం ఉద్యమించాలని టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజ్ శ్రీనివాసరావు సూచించారు. మంగళవారం గోలేటిలోని యూనియన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి యూనియన్ అనుబంధ తెలంగాణ సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం బెల్లంపల్లి ఏరియా అధ్యక్షుడుగా ఆంబాల ఓదెలు నియామించారు. ఈ సందర్భంగా అంబాల ఓదెలు మాట్లాడుతూ కాంటాక్ట్ కార్మికుల పెండింగ్ సమస్యల కోసం నిరంతర కృషి చేసి వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ ఏరియా కమిటీ నాయకులు గజల్ చంద్రశేఖర్, మారిన వెంకటేష్, అలవేణి సంపత్, ఓరం కిరణ్, మాంతూ సమ్మయ్య, ఫిట్ కార్యదర్శులు మెరుగు రమేష్, కారణాధం వెంకన్న, గణపతి, గాజువేని శ్రీనివాస్, విజ్జిన్న, నాయకులు బొంగు వెంకటేష్, కైతస్వామి, వీరస్వామి, కాంట్రాక్ట్ కార్మికులు ప్రవీణ్, గోపాల్ గౌడు, చారి పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో సల్గుపెల్లి విద్యార్థికి బంగారు పతకం

నవతెలంగాణ-బెజ్జూర్



కరాటే పోటీల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని మండలంలోని సలగుపల్లి గ్రామానికి చెందిన మడావీ మనోహర్-మడావీ రాధాల మూడవ కూతురు మడవి స్నేహలత సాధించింది. ఆగస్టు నెలలో వరంగల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచి మొదటి బహుమతిగా బంగారు పథకాన్ని సాధించింది. నవంబర్ 7 నుంచి 10 వరకు గోవాలో నిర్వహించే వరల్డ్ కప్ పోటీల్లో ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనుంది. ఈ సందర్భంగా స్నేహలతను గ్రామస్తులు తల్లిదండ్రుల అభినందించారు.

నూజివీడు సీడ్స్ ఆధ్వర్యంలో పత్తి క్షేత్ర ప్రదర్శన



నవతెలంగాణ-దహెగాం

మండలంలోని బీబ్రా గ్రామంలో రైతు జుండి గణేష్ వ్యవసాయ క్షేత్రంలో నూజివీడు సీడ్స్ పత్తి విత్తనాల పంట దిగుబడిపై రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. నూజివీడు సీడ్స్ కంపెనీ ఏరియా సేల్స్ మేనేజర్ ఏ.రాజబాబు మాట్లాడుతూ నూజివీడు పత్తిరకం విత్తనాలు వర్షపాతాన్ని తట్టుకొని రసం పీల్చు పురుగులను తట్టుకునే శక్తి ఉంటుందన్నారు. పంటకు అధిక కాయలు కాయడమే కాకుండా బలంగా ఉంటుందని, రసం పీల్చు పురుగులను సమర్థంగా తట్టుకుంటుందన్నారు. దీని ద్వారా రైతుకు సాగు ఖర్చు తగ్గుతుందని, ప్రతి రైతు నూజివీడు విత్తనాలను వాడి అధిక దిగుబడి పొందాలని సూచించారు. గ్రామానికి చెందిన ఉత్తమ రైతులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో నూజివీడు సీడ్స్ సిబ్బంది శిరీష్, రైతులు పాల్గొనారు.

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని గుండ్లపేట గ్రామంలో గ్రామ యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఎస్సై కొమురయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. అనంతరం గుంట్లపేట క్రీడాకారులకు వాలీ బాల్ కిట్టు అందించి రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి చంద్రమౌళి, నాయకులు ముత్తినేని తిరుపతి, దెబ్బటి మహేష్, బండి మహేష్, బండి ప్రభాకర్, చిలువేరు భాస్కర్, బండి భీమయ్య గిరుగుల చిన్నయ్య, దేవాజీ, పొట్టే సత్యనారాయణ, గ్రామ యువకులు పాల్గొన్నారు.

సంఘం శరణం గచ్ఛామి అంబేద్కర్ నాటకం

నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సంఘం శరణం గచ్ఛామి అంబేద్కర్ తెలుగు నాటకం కార్యక్రమాన్ని హైదరాబాద్ కళాజాత బృందంతో ఆల్ ఇండియా అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. నాటక ప్రదర్శను వీక్షించాడనికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కమిటీ సభ్యులు ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు పై చదువులకు అంబేద్కర్ జీవిత చరిత్ర ఎంతో దోహద పడుతుందని, కులమత బేధాలకు అతీతంగా అంబేద్కర్ నాటకం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు వీక్షించి విజయవంతం చేయాలన్నారు.

మహిళా ఉద్యోగుల ఉద్యోగోన్నతులకు కౌన్సెలింగ్



నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు గోలేటిలోని సీఈఆర్ క్లబ్ లో పదోన్నతులు, హోదా గల ఉద్యోగాలపై అధికారులు మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎస్ఓటు జీఎంకె రాజమల్లు సింగరేణిలోని పలు హోదాల్లో ఉన్న ఉద్యోగాలు, పదోన్నతుల కాల పరిమితి గురించి వివరించారు. 16 డిసిగ్నేషన్ల పై అవగాహన కల్పించారు. మహిళ బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దార్లు ఎంచుకున్న డిసిగ్నేషన్ల ఉద్యోగాలకు అనుగుణంగా తగిన శిక్షణ అందించిన తర్వాత సంబంధిత ఉద్యోగాలకు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆసక్తి గల ఉద్యోగుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమమలో డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్ కుమార్ బెహరా, సీనియర్ మెడికల్ అధికారి డా.ఎం.మురళి, సీనియర్ పర్సనల్ అధికారి ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

'కళ్లకు గంతలు కట్టారు.. చితకబాదారు..'

- అడవి పందిని హతమార్చారనే అనుమానం
- ఏడుగురిపై అటవీ అధికారుల దౌర్జన్యం
- అటవీ డివిజన్ కార్యాలయం ముందు బీజేపీ, భజరంగ్‌దళ్ శ్రేణుల ఆందోళన
- తెల్లవారుజామున 4 గంటలకు కోర్టులో హాజరుపర్చిన అధికారులు
- అటవీ అధికారులపై సిర్పూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ అటవీ డివిజన్ పరిధిలోని అటవీ అధికారుల తీరు వివాదాస్పదంగా మారింది. సిర్పూరు రేంజ్ పరిధిలో అడవి పందిని హతమార్చారనే అనుమానంతో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న అటవీ అధికారులు వారిని గదిలో బంధించి చితకబాదారనే విషయం వెలుగులోకి రావడంతో సోమవారం రాత్రి అటవీ డివిజన్ కార్యాలయం ముందు బీజేపీ, భజరంగ్‌దళ్ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. సిర్పూరు రేంజ్ పరిధిలోని సిర్పూరు పంచాయతీ బెంగాలీ క్యాంప్‌కు చెందిన గౌతమ్ సర్కార్, అశోక్ ఠాకూర్, దీపక్ ఠాకూర్, ప్రణబ్ మండల్ అలియాస పింకూ మండల్, శంకర్ బేపారి, అరవింద్ గరామి, హీరాపూర్‌కు చెందిన కమ్మరి పోచంలు అడవి పందిని హతమార్చారనే అనుమానంతో ఆదివారం ఉదయం 11 గంటలకు అటవీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వీరిని కాగజ్‌నగర్ డివిజన్ కార్యాలయానికి తరలించి గదిలో నిర్బంధించారు. విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు పాల్వాయి సుధాకర్‌రావు ఆధ్వర్యంలో పలువురు డివిజన్ కార్యాలయానికి చేరుకున్నారు. భజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ శివగౌడ్ కూడా అక్కడికి చేరుకున్నారు. వీరి రాకను ముందే పసిగట్టిన అటవీ అధికారులు ప్రధాన ద్వారానికి తాళం వేయడంతో పాటు అనుమానుతులను బంధించిన గదికి కూడా తాళం వేశారు. దీంతో నాయకులు, అధికారులకు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. గదిలో నిర్బంధంలో ఉన్న అనుమానితులు కిటికీలో నుండి మీడియాతో మాట్లాడారు. తమను సిర్పూరు రేంజ్ అధికారి ఇక్బాల్, సెక్షన్ అధికారి సద్దాంతో పాటు మరో ఇద్దరు కళ్లకు గంతలు కట్టి మరీ చితకబాదారని వాపోయారు. ఈ విషయం తెల్సిన నాయకులు వారిని వెంటనే తమకు చూపెట్టాలని డిమాండ్ చేశారు. పరిస్థితి ఉద్రికత్తమవుతుండడంతో కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం, టౌన్ సీఐ రాజేంద్రప్రసాద్, ఎస్ఐలు దీకొండ రమేష్, సుధాకర్, మహేందర్‌లు అక్కడికి చేరుకని వారిని సముదాయించే ప్రయత్నం చేశారు. అనుమానితులను అదుపులోకి తీసుకొని 24 గంటలు గడిచిపోయిన ఇప్పటి వరకు ఎందుకు కోర్టులో హాజరు పర్చలేదని నాయకులు ప్రశ్నించారు. వారిని వెంటనే తమకు చూపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలిసి అటవీ అధికారులు హుటాహుటిన వారిని కోర్టులో హాజరు పర్చేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. రాత్రి 11 గంటల సమయంలో పోలీసు బందోబస్తు మధ్య వారిని సిర్పూరు ఆస్పత్రికి తరలించి వైద్య పరీక్షల అనంతరం మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు కోర్టులో హాజరు పర్చారు. అనంతరం రిమాండ్‌కు తరలించారు.

అటవీ అధికారులపై పోలీసులకు ఫిర్యాదు

కాగా తమ వారిని చితకబాదిన అధికారులపై చర్యలు తీసుకోవాలని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సిర్పూరు రేంజ్ అధికారి ఇక్బాల్‌తో పాటు సెక్షన్ అధికారి సద్దాం, బీట్ అధికారి హబీబా, వాచర్ ఇర్ఫాన్, జీపు డ్రైవర్ హబీబ్‌లపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితుడు గౌతం సర్కార్ తండ్రి గోసాయి సర్కార్ మంగళవారం సిర్పూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అడవి పందిని హతమార్చినట్లు వీరు అంగీకరించినా అటవీ అధికారులు ఇతర కక్షలను దృష్టిలో ఉంచుకొని తమ వారిని పశువులను బాదినట్లు బాదారని ఆయన ఆ ఫిర్యాదులో పేర్కొన్నాడు.



గదిలో బందీలుగా ఉన్న అనుమానితులు



డివిజన్ కార్యాలయంలో అనుమానితులను ఉంచిన గది వద్ద పోలీసు బందోబస్తు

మాదకద్రవ్యాల రహిత సమాజానికి కృషి చేయాలి



నవతెలంగాణ-కెరమెరి

మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం కృషి చేయాలని ఎస్సై గుంపుల విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, వీటికి అలవాటు పడితే ఆర్థికంగా, ఆరోగ్య పరంగా, అనేక ఇబ్బందులు తప్పవని సూచించారు. డ్రగ్స్ వినియోగం దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు సోషల్ మీడియాతో పాటు కళాశాలలు, పాఠశాలలలో అవగాహన కార్యక్రమాలు సమర్థవంతంగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అన్ని రకాల మాదకద్రవ్యాలను అలవాటు పడకుండా విద్యార్థులను చైతన్యవంతం చేయాల్సిన అవసరముందన్నారు. ఎక్కడైనా మాదకద్రవ్యాలున్నట్లు సమాచారం ఉంటే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనకు సంభవించిందిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ఇంఛార్జీ నవీన్ రెడ్డి,అధ్యాపకులు శ్రీనివాస్, స్వామి, కిషోర్, రాము, సునీల్ సరళ పాల్గొన్నారు.

పని ప్రదేశాల్లో మహిళ ఉద్యోగులకు రక్షణ కల్పించాలి



నవతెలంగాణ-రెబ్బెన

పని ప్రదేశాల్లో మహిళ ఉద్యోగులు, కార్మికులకు భద్రత కల్పించాలని ప్రగతిశీల మహజళ సంఘం జిల్లా నాయకురాళు పెంటపర్తి లక్ష్మీ అన్నారు. ఐఎఫ్‌టీయూ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా గోలేటి సివిక్ మహిళా కార్మికుల నిరసన కార్యక్రమం చేపట్టారు. పశ్చిమబెంగాల్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోల్‌కతా అర్జీ కార్ ఆస్పత్రిలో వైద్యురాలిపై లైంగికదాడి, కేరళ హేమ కమీషన్ రిపోర్ట్, అయోధ్యలో పారిశుధ్య కార్మికులపై సామూహిక అత్యాచారం ఇలా అనేక ఘటనలు జరిగాయన్నారు. పని ప్రదేశంలోనే లైంగిక హింస జరుగుతుందన్నారు. మహిళలు తమ పొందిన ఉద్యోగ, ఉపాధిని కాపాడుకోవాలంటే వివిధ గడ్డు పరిస్థితిలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మహిళాల రక్షణ కోసం చట్టాను కఠినం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ నాయకులు, కార్మికులు కవిత, తార, నాగలక్ష్మి, రాణి, ఈశ్వరి, మోతుబాయి, శంకరమ్మ, సునీత, కమల పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని కళ్యాణి అన్నారు. జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బెల్లంపల్లికి చెందిన స్కూల్ అసిస్టెంట్ సునీత ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ యాదగిరి అధ్యక్షతన విద్యార్థులకు నిర్వహించిన హార్ట్ ఫుల్‌నెస్ కార్యక్రమం అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హార్ట్ ఫుల్‌నెస్ కార్యక్రమాన్ని విద్యార్థులు అవగాహన చేసుకోవాలన్నారు. విద్యార్థులు యుక్త వయసులో చెడు అలవాట్లయిన టొబాకో ఉత్పత్తులు, గుట్కా నమలడం, డ్రగ్స్ లాంటి వాటికి దూరంగా ఉండాలని, తమ భవిష్యత్తు జీవితాన్ని ఆనందంగా ఆరోగ్యంగా గడపడాలనీ సూచించారు. ఏకాగ్రత పెంపొందించడానికి విద్యార్థులు మెడిటేషన్, యోగ, ప్రాణాయామం లాంటివి చేయాలని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధితోనే కుటుంబాల్లో వెలుగులు నింపాలనీ, ఉన్నత స్థానాలకు చేరుకోవాలనీ సూచించారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రిజినల్ స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ సట్ల శంకర్, యస్‌జీఎఫ్ జిల్లా సాఫ్ట్ బాల్, బేస్బాల్ అధ్యక్షుడు బాబురావు, ఉపన్యాకులు కోసరి మహేష్, మేక సురేందర్, శ్రీనివాస్ ఇంటర్మీడియట్ విద్యార్థులూ పాల్గన్నారు.

దండారి ఉత్సవాల్లో ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద అంకమ దేవ ఆలయం సందర్శనకు వచ్చి నిర్వహించిన దండరి ఉత్సవాల్లో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పాల్గొని ఆడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తీసుకెళ్లాలన్నారు. ఆదివాసుల జీవన విధానం ఇతర వర్గాలతో పోలిస్తే ఎంతో విభిన్నంగా ఉంటుందన్నారు. సమాజానికి దూరంగా ప్రకృతికి దగ్గరగా పండగలు నిర్వహించుకోవడం చెప్పుకోదగ్గ విషయమన్నారు. దండారి అనేది ఆదివాసులతో మమేకమై ఉందని తెలిపారు. ఈ సంస్కృతి ఇలాగే కొనసాగించాలని సూచించారు. ప్రభుత్వం దండారీలకు రూ.20 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, నాయకులు గుండా వెంకన్న, ఆదివాసీ నాయకులు మడవి శ్రీనివాస్, కొమరం వెంకటేష్, ఆత్రం రఘు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్స్ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుని నియామకం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన రేణుకుంట్ల శివకుమార్‌ను నియమిస్తూ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పాడి గణపతిరెడ్డి లేఖ జారీ చేశారు. ఈ మేరకు శివకుమార్ నియామక ఉత్తర్వులను అందుకున్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ రా రైస్ మిల్లర్ల సమస్యల పరిష్కారంతో పాటు వ్యాపారాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

భీం స్ఫూర్తితో ముందుకు సాగాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

కుమురం భీం స్ఫూర్తితో ముందుకు సాగాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మీ అన్నారు. మంగళవారం మండలంలోని మోవాడ్ గ్రామంలో నిర్వహించిన కుమురం భీం వర్ధంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై భీం విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసీ సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు. ఆదివాసులు సమైక్యంగా ఉండాలన్నారు. భీం ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు.

అదనపు గదిలో మంజూరుకు ప్రయత్నం

అంతకు ముందు మండలంలోని వావుదాం పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో తరగతి గదులు సరిపోకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామస్తులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీంతో అదనపు గదుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారులను ఫోన్‌లో ఆదేశించారు. ఆమె వెంట మాజీ ఎమ్మెల్యే ఆత్రంసక్కు, పీఏసీఎస్ చైర్మన్ అలీ బిన్ అహ్మద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జాబరి రవీందర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలి



నవతెలంగాణ-బెజ్జూర్

మండల కేంద్రంలో వారంతా సంతకు కేటాయించిన ప్రభుత్వ స్థలం ఆక్రమణలకు గురవుతుందని దానిని కాపాడాలని మండల కేంద్రానికి చెందిన యువకులు కోరారు. మంగళవారం డీపీఓ నాగరాజు గౌడుకు వినతిపత్రాన్ని అందించారు. ప్రభుత్వ స్థలం ఖాళీగా ఉండడంతో కొందరు వ్యక్తులు దీనిని ఆక్రమించుకొని కబ్జా చేస్తున్నారని తెలిపారు. దీంతో ప్రభుత్వ ఆశయం నెరవేయడం లేదని ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే దీనిపై చర్య తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బెజ్జూర్ యువకులు గుమ్మల శ్రీనివాస్, షణ్ముఖ చారి, సల్మాన్ ఖాన్, జంగిటి మల్లయ్య ఉన్నారు.

పిల్లల ఎదుగుదలపై అవగాహన

నవతెలంగాణ-వాంకిడి

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మంగళవారం పిల్లల ఎదుగుదలపై మండల సమన్వయకర్త రఘువీర్ అవగాహన కల్పించారు. పిల్లల్లో ఎదుగుదల లోపం, ఆరోగ్య పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం, రక్తహీనత ఎలా గుర్తించాలో వివరించారు. కార్యక్రమంలో వైద్యాధికారి వినయ్ ఉప్రే, ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన డీసీడీఓ

నవతెలంగాణ-బెజ్జూర్

మండలంలోని బెజ్జూర్, సలుగుపెల్లి గ్రామాల్లోని ఆశ్రమ పాఠశాలలను మంగళవారం డీసీడీఓ శకుంతల ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహార అందించాలని సిబ్బందికి సూచించారు. చలికాలం ప్రారంభమైన నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 10వ తరగతిలో మెరుగైన ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

అదనపు కలెక్టర్‌కు వీడ్కోలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా పని చేసి బదిలీపై పెద్దపెల్లికి వెళుతున్న దాసరి వేణుకు కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి ఇతర అధికారులతో కలిసి వీడ్కోలు పలికారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్‌ను సన్మానించినంతరం మాట్లాడుతూ అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా దాసరి వేణు జిల్లాకు అందించిన సేవలు అభినందనీయమన్నారు. జిల్లాలో సంవత్సరం 4 నెలల పాటు పనిచేశారని తెలిపారు. గత శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా విధులు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఆర్డీఓ లోకేశ్వర్ రావు, కలెక్టరేట్ విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

నవతెలంగాణ-పెంచికల్‌పేట్



మండలంలోని ఎల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ రామకృష్ణ ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బ్యాంకు ఖాతాను కలిగి ఉండాలని, బ్యాంకు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, సకాలంలో రుణాలను చెల్లించాలన్నారు. బ్యాంకు ఇన్సూరెన్సును కట్టుకోవాలని, డిజిటల్ లావాదేవీల గురించి తెలుసుకోవాలని సూచించారు.

రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-లక్షెట్టిపేట



రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల్లో స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థిణులు ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్ర వైల్డ్ విస్డం గ్లోబల్ ఛాలెంజ్ డబ్ల్యూడబ్ల్యూఎఫ్-2024లో భాగంగా హైదరాబాద్‌లోని గోల్కొండ గల్ఫ్ క్లబ్ నిర్వహించిన రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలో జిల్లా స్థాయి నుంచి లక్షెట్టిపేట సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థినులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ రమా కల్యాణి తెలిపారు. డీ రిషిత, ఎం మనస్విని, అనే విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. అదేవిధంగా విద్యార్థినులకు గైడ్ సలహాలు ఇచ్చిన ఉపాధ్యాయురాలు కె.శిరీష ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. వీరిని కళాశాల ప్రధానోపాధ్యాయులు కె.రామ కళ్యాణి, వైస్ ప్రిన్సిపాల్ కె. మహేశ్వర రావు, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీలత, ఉపాధ్యాయులు అభినందించారు.

సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-జన్నారం



తమ సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శులు కోరారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పనిచేస్తూ పథకాల ఫలాలను ప్రజలకు చేరవేస్తున్నారన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. పంచాయతీ కార్యదర్శుల అవుట్ సోర్సింగ్ నియామక విధానం రద్దు చేస్తూ ప్రస్తుతం పని చేస్తున్న వారిని నియామకం పొందిన నాటి నుంచి సర్వీసు పరిగణిస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా మారుస్తూ క్రమబద్ధీకరణ చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు మహేష్, శ్రీకాంత్ శ్రీపాల్, గ్రామాలకు చెందిన కార్యదర్శులు పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలి



నవతెలంగాణ-తాండూర్

బెల్లంపల్లి నూతన కూరగాయల మార్కెట్‌కు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరు పెట్టాలని ఎంసీపీఐ(యూ) పార్టీ జిల్లా కార్యదర్శి సుబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ కోరారు. మంగళవారం ఎన్సీపీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్డీఓ హరికృష్ణ, తహసీల్దార్ జోత్స్నకు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో బెల్లంపల్లి కూరగాయల మార్కెట్‌కు కాకా(గడ్డం వెంకట స్వామి) పేరు పెట్టాలని తీర్మానించడం బాధాకరమన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకుల పేర్లు పెట్టడం సమంజసం కాదనన్నారు. వ్యక్తుల పేర్లు కాకుండా వ్యవస్థలో మార్పు తెచ్చిన రిజర్వేషన్ల ప్రదాత డా.బీఆర్ అంబేద్కర్ పేరు కూరగాయల మార్కెట్‌కు పెట్టాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ బెల్లంపల్లి పట్టణ, మండల కార్యదర్శులు ఆరెపల్లి రమేష్, ఆరెపల్లి సతీష్ పాల్గొన్నారు.

మహిళా కార్మికుల భద్రతకు పోరాడుదాం



నవతెలంగాణ-నస్పూర్

మహిళా కార్మికులు, ఉద్యోగుల పని స్థలాల్లో భద్రతకు పోరాడుదామని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎస్సీసీడబ్ల్యూయూ-ఐఎఫ్టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మానందం అన్నారు. మంగళవారం యూనియన్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్‌లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల పని స్థలాలలో ఎదుర్కొంటున్న లైంగికహింసపై అందరినీ మేల్కొనేలా చేశాయన్నారు. అక్టోబరు 29, 30 తేదీలలో దేశవ్యాప్తంగా అనేక రంగాలలో పనిచేస్తున్న మహిళా కార్మికులతో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. పని స్థలాలలో లైంగిక హింస వివిధ రూపాలలో ఎదుర్కోవడమనేది పని స్థలాలలో మహిళల భద్రతకు సంబంధించిన విషయాలలో ముఖ్యమైందని, రక్షణ కల్పించాలని ప్రభుత్వాలను సంఘటిత రూపంలో డిమాండ్ చేయాల్సిన అవసరముందన్నారు. పని స్థలాలలో మహిళా కార్మికులు, ఉద్యోగులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీకాంత్, ఎస్సీసీడబ్ల్యూయూ కార్మికులు అప్పారావు, శంకర్, సుధాకర్, వెంకన్న, సమ్మయ్య, రాజేష్, సురేష్, రాము, ఎల్లయ్య, శారద, కవిత, విజయ, సుప్రియ, సత్తెక్క పాల్గొన్నారు.

బీపీ మండల్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి



నవతెలంగాణ-మంచిర్యాల

కేంద్ర ప్రభుత్వం వెంటనే బీపీ మండాల్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం గాంధీ పార్క్ వద్ద మౌన దీక్ష చేపట్టారు. అప్పటి జనతా ప్రభుత్వం బీసీలకు న్యాయం చేకూర్చడానికి 1978లో బీపీ మండల్ కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని 1978లో ఏర్పాటు చేసిన కమిషన్ దేశవ్యాప్తంగా పర్యటించి 1980లో 40 అంశాలతో కూడిన నివేదికను ఇవ్వడం జరిగిందని తెలిపారు. నివేదిక ఇచ్చి 40 సంవత్సరాలు దాటుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిఫార్సులు అమలు చేయలేదన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న బీజేపీ బీసీ పక్షపాతి అని చెప్పుకుంటున్న బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టి కూడా మండల్ కమిషన్ సిఫార్సుల ఊసేత్తకపోవడం బీసీల పట్ల వివక్ష, కుట్రగా భావిస్తున్నమని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బీపీ మండల్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

జీఎంను సన్మానించిన ఎస్టీపీపీ అధికారులు

నవతెలంగాణ-జైపూర్

సింగరేణిలో 42 సంవత్సరాల సుదీర్ఘ కాలం వివిధ హోదాల్లో విధులు నిర్వహించిన శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డిని ఎస్టీపీపీ అధికారులు సన్మానించారు. ఈనెల 31న ఉద్యోగ విరమణ పొందుతున్న జీఎం సంజీవరెడ్డిని మంగళవారం ఎస్టీపీపీ పరిపాలన భవనంలో ప్లాంట్ ఈడీ రాజశేఖర్ రావుతో పాటు అధికారులు శాలువాలతో సత్కరించి జ్ఞాపిక, మొక్కను అందించి సేవలను కొనియాడారు. సింగరేణి ఉద్యోగిగా వివిధ ప్రాంతాలలో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించిన సంజీవరెడ్డితో గల సన్నిహిత సంబంధాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా సింగరేణి సంస్థకు సంజీవరెడ్డి అందించిన సేవలను కొనియాడారు.



క్యూబా ప్రజలకు అండగా నిలబడదాం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్
- సీఐటీయూ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన ప్రదర్శన

నవతెలంగాణ-లక్షెట్టిపేట

క్యూబాపై అమెరికా విధించిన ఆర్థిక దిగ్బంధనానికి ముగిపు పలకడంతో పాటు క్యూబా ప్రజలకు అండగా నిలబడాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ కోరారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండలంలోని తహసీల్దార్ కార్యాలయ రోడ్డుపై ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 31 సంవత్సరాలుగా జనరల్ అసెంబ్లీ క్యూబాకు వ్యతిరేకంగా అమెరికా విధించిన ఆర్థిక, వాణిజ్య, ఆర్థికదిగ్బంధనానికి ముగింపు పలకాలి అనే తీర్మానాన్ని అత్యధికమెజారిటీతో ఆమోదించిందన్నారు. 63 సంవత్సరాలుగా దిగ్బంధనం వల్ల క్యూబా ఆర్థికంగా రూ.164.14 బిలియన్ డాలర్లను నష్టపోయిందన్నారు. ట్రంప్ అధికారంలో ఉన్నప్పుడు అమెరికన్లు క్యూబాకు ప్రయాణించటానికి అడ్డంకులు కల్పిస్తూ అనేక కొత్తకొత్త నిబంధనలను జారీ చేసిందన్నారు. అవే ఆంక్షలు, నిబంధనలు అమెరికా అధ్యక్షుడు బైడెన్ పరిపాలనలో కూడా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ నిబంధనల కారణంగా ఆహార దిగుమతులు తగ్గిపోయాయి అమెరికా క్యూబాను తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న దేశంగా పరిగణిస్తుందని ఆరోపించారు. క్యూబా ఆరోగ్య సంరక్షణ, ఆహారం, వ్యవసాయ రంగాలకు వర్తించే విధంగా అమెరికా ఉద్దేశపూర్వకంగా నిషేధాలు, పరిమితులను అమలుచేస్తుందని ఆరోపించారు. ప్రస్తుతం జరగబోయే ఐక్య రాజ్య సమితి సమావేశాల్లో క్యూబా దేశంపై అమెరికా సామ్రాజ్య వాజ్య దేశం పెట్టిన నిర్బంధాన్ని తీసివేసి, క్యూబా ప్రజలకు ఈ దేశ, తెలంగాణ రాష్ట్ర ప్రజలు మద్దతుగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ అనుబంధ మెడికల్ హెల్త్ యూనియన్ జిల్లా నాయకులు మల్లేష్, శోభ, ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి సునీత పాల్గొన్నారు.

జన్నారం : క్యూబాపై అమెరికా దౌర్జన్యాన్ని ఖండిస్తు ప్రజలకు అండగా నిలబడదామని సీఐటీయూ మండల నాయకులు కే బుచ్చయ్య, అంబటి లక్ష్మణ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో అక్టోబర్ 29న రాష్ట్రవ్యాప్త సంఘీభావ ప్రదర్శనలో భాగంగా మండలం సీఐటీయూ కమిటీ ఆధ్వర్యంలో ప్లకార్డ్స్ చేపట్టి, క్యూబా ప్రజలకు అండగా నిలబడి వారికి సంఘీభావం ప్రకటించారు. ప్రపంచ శాంతి నెలకొల్పడానికి, సామ్రాజ్యవాద అమెరికా దేశ దుర్మార్గపు ఆలోచనకు ముగింపు పలకాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు కామ్రేడ్ దాసండ్ల రాజన్న, కిషన్, భీంరావ్ పాల్గొన్నారు.



లక్షెట్టిపేట



జన్నారం

సాగు చట్టాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-మందమర్రి



సాగు చట్టాలు, న్యాయ సహాయంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని సీనియర్ జడ్జి, న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి అన్నారు. మంగళవారం సండ్రోన్‌పల్లి రైతు వేదికలో మండల పరిధిలోని రైతులకు డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తి మాట్లాడుతూ ఆర్ఓఆర్ చట్టం, సవరణలు, విత్తన చట్టం, భూ సంస్కరణలు తదితర అంశాలను తెలియజేశామన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి జి.కల్పన ప్రభుత్వ పరంగా వ్యవసాయ శాఖ ద్వారా అమలయ్యే పథకాల గురించి తెలియజేవారు. చెన్నూరు ఏడీఏ బానోత్ ప్రసాద్ మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా డీలరు నుండి రిసిప్ట్ పొంది పంట పూర్తయ్యేవరకు భద్రపరచుకోవాలన్నారు. పంటకు విత్తనం ద్వారా నష్టం జరిగితే చట్ట పరంగా న్యాయం పొందవచ్చునని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి ప్రభుత్వ పథకాలు రైతు బీమా, రైతు భరోసా, పి.యమ్ కిసాన్, రైతు రుణ మాఫీ, చట్ట భద్రతపై అవగాహన కల్పించారు. న్యాయ సేవా డిఫెన్స్ కౌన్సిల్ అధికారి ఎండీ సందాని రైతులు సాగు చట్టాలు తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓలు ముత్యం తిరుపతి, కనకరాజు, ఈజీఎస్ ఏపీఓ రజియా సుల్తానా, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఈద లింగయ్య, మాజీ సర్పంచులు కోట రాయలింగు, సోదరి పుణ్ణం, తిరుపతి, రైతులు గుర్రం శ్రీనివాస్, రాయమల్లు, రామచందర్, కమల మనోహరరావ్, ఫిరోజ్, పెంచాల రాజలింగు, ఫర్టిలైజర్ డీలర్లు పాల్గొన్నారు.

మట్టి నమూనాల సేకరణ



నవతెలంగాణ - హాజీపూర్

మండలంలో భూసార పరీక్షలు, ఎరువుల వాడకంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ రాజమణి మంగళవారం మండలంలో పర్యటించారు. పలు గ్రామాల్లో మట్టి నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ మట్టి నమూనా, విశ్లేషణల ద్వారా సూక్ష్మ పోషకాలు, స్థూల పోషకాల నిర్ధారణ జరుగుతుందన్నారు. పంటలకు ఎంత ఎరువులు వినియోగించాలి అని అవగాహన కల్పించారు. అతిగా యూరియా, డీఏపీ వాడకం వలన సూక్ష్మ పోషకాల అసమతుల్యత ఏర్పడి పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందని తెలిపారు. భూమి, నీటి కాలుష్యం జరుగుతుందన్న సందర్భంలో మట్టి నమూనా సేకరించి పోషకాల లభ్యత ఆధారంగా భూసార మ్యాప్‌లు తయారు చేసి ఎరువుల వాడకం మోతాదు తెలియజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ కృష్ణ, ఏఈఓ కొమురయ్య, మౌనిక, ప్రసన్న, రైతులు పాల్గొన్నారు.

గులాబీ రంగు, లద్దె పురుగు నివారణ చర్యలు

- భీమారం మండల వ్యవసాయ అధికారి సుధాకర్



నవతెలంగాణ-జైపూర్

భీమారం మండలం ఆరేపల్లి శివారులో పత్తి పంట క్షేత్రాల్లో గులాబీ రంగు, లద్దె పురుగు ఉధృతి కనిపిస్తోందని మండల వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్ తెలిపారు. మంగళవారం ఆరేపల్లి శివారు పత్తి పంట క్షేత్రాలను సందర్శించిన ఆయన గులాబీ రంగు, లద్దే పురుగు నివారణ చర్యలు సూచించారు. నోవాల్యూరెన్ 250 ఎంఎల్, ఏమామెక్టిన్ బెంజొయెట్ 250 గ్రా. ఎకరానికి పిచికారి చేస్తే లద్దె పురుగు నివారణ సాధ్యమవుతుందన్నారు. గులాబీ రంగు పురుగు నివారణకు థయో మేథా క్షిమాతో లాంబ్డా సైహాలోత్రిన్ 200 ఎంఎల్ ఎకరాకు 200 లీటర్ల నీటితో కలిపి పిచికారి చేస్తే గులాబీ రంగు పురుగు నివారణ అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆరేపల్లి శివారు రైతులు పాల్గొన్నారు.

సంస్కృతి, సాంప్రదాయంపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-తాండూర్

బెల్లంపల్లి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మంగళవారం భారతీయ సంస్కృతి, సాంప్రదాయ పద్ధతిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వివిధ రాష్ట్రాల భాష సంస్కృతి ఆచార వ్యవహారాలు సాంప్రదాయ పద్ధతులపై విద్యార్థులకు వివరించారు. పాఠశాల డైరెక్టర్ రవి ప్రసాద్ మాట్లాడుతూ భారత దేశం సర్వమత సాంప్రదాయాలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. దేశంలో 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలను కలిగి ఉందన్నారు. అయిన ప్రతి రాష్ట్రంలో సొంత భాష, వివిధ మతాలను అనుసరిస్తారన్నారు. భారతదేశ సంస్కృతి చాలా గొప్పదని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.రాజా రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు భవిష్యత్ నాశనం చేసుకోవద్దు

- మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్



నవతెలంగాణ-మంచిర్యాల

మెడికల్ కళశాలలో చదువుకునే విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దని ఉత్తమ డాక్టర్‌లుగా ఎదిగే కళాశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో యాంటీ డ్రగ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాగింగ్, గొడవలకు పాల్పడడం చట్ట రీత్యా నేరమని, ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడినట్లైతే శిక్షార్హులు అవుతారని తెలియజేశారు. గంజాయి, గుట్కా, సిగరెట్ వంటి ఇతర మత్తు పదార్థాలకు బానిసలైతే జీవతం నాశనం అవుతుందన్నారు. విద్యార్థిని, విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమం లో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ సులేమాన్, మంచిర్యాల పట్టణ సీఐ ప్రమోద్ రావు, ఎస్ ఐ లు సనత్, ప్రవీణ్, మెడికల్ కళాశాల ప్రొఫెసర్స్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

జీఎంను సన్మానించిన సీఐటీయూ నాయకులు



నవతెలంగాణ-నస్పూర్

ఉద్యోగ విరమణ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డిని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) నాయకులు సన్మానించారు. మంగళవారం శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ఆవరణలో జీఎంను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభివృద్ధికి తన వంతు కృషి చేశారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితం సుఖశాంతులతో వెలుగొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఓసీపీ ఫిట్ సెక్రటరీ సీపతి బాబేష్ , నాయకులు జగన్ మోహన్ రెడ్డి, కోన ఓదెలు, మహేందర్ పాల్గొన్నారు.

విద్యుత్తు లైన్‌ను తొలగించండి

నవతెలంగాణ-తాండూర్

మండలంలోని బోయపల్లి గ్రామంలో నివాస గృహాలపై నుండి ఉన్న 11కేవీ విద్యుత్తు లైన్‌ను తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. మంగళవారం విద్యుత్ శాఖ ఇంజనీర్‌కు వినతిపత్రం అందించి సమస్యను విన్నవించారు. బోయపల్లి, మాసాడి తిరుపతి ఇంటి నుండి ఎస్సీ కాలనీ వరకు ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్ వల్ల గ్రామంలో ప్రమాదం పొంచిఉందని తెలిపారు. అనంతరం బోయపల్లి గ్రామంలో అనారోగ్యానికి గురైన ఇప్పరాజంను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాసాడి తిరుపతి, మాసాడి నారాయణ, ఎలిగేటి.రమేష్, బర్లగూడెం తిరుపతి, ప్రభాకర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బాణసంచా దుకాణదారులు నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ-వేమనపల్లి

బాణాసంచా దుకాణదారులు నిబంధనలు పాటించాలని నీల్వాయి ఎస్ఐ శ్యాం పటేల్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దుకాణదారులు సంబంధిత ప్రభుత్వ శాఖల అనుమతులు తీసుకోవాలని తెలిపారు. అనుమతి లేకుండా బాణాసంచాను ఇళ్లల్లో , షాపుల్లో జన సముదాయాల మధ్య గోదాముల్లో నిల్వ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్స్ కలిగిన వారు దీపావళి సామాగ్రి ఉన్న ప్రదేశాలలో ఫైర్ సేఫ్టీ పాటించాలన్నారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉద్యోగ విరమణ పొందుతున్న అధికారికి సన్మానం



నవతెలంగాణ-మందమర్రి

ఈ నెల ఉద్యోగ విరమణ పొందుతున్న ఎన్విరాన్మెంటల్ సెల్ అధికారి ప్రభాకర్‌ను సత్కరించారు. మంగళవారం ఇల్లందు క్లబ్‌లో జీఎం దేవేందర్ అధ్యక్షతన ఉన్నతాధికారులు జ్ఞాపికను అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జీఎం జి.దేవేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారికి విరమణ అనివార్యమని అన్నారు. విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవనం కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రభాకర్ ఏరియాకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం రఘుపతి, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, జనరల్ మేనేజర్ కార్యాలయ డిపార్ట్‌మెంట్‌లు, హెచ్ఓడీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-హాజీపూర్

నిరుపేద కుటుంబానికి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు అండగా నిలిచారు. గుడిపేట్ గ్రామానికి చెందిన మొగుర్ల శ్రావ్య కొన్ని రోజులుగా నరాల సంబధిత వ్యాధితో బాధపడుతున్న సమయంలో ఆరోగ్య ఖర్చుల నిమిత్తం రూ .2.5 లక్షల ఎల్ఓసీని కుటుంబ సభ్యులకు డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అందజేశారు.



5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్

బుధవారం | అక్టోబర్ 30, 2024 | www.navatelangana.com

ఫుడ్ సేఫ్టీ అధికారిని నియమించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారిని నియమించాలని, సీఆర్‌ఓ కమిటీ సభ్యులు అన్నారు. మంగళవారం కలెక్టర్ రాజర్షిషాను కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో గత కొన్ని నెలల నుంచి (ఫుడ్ సేఫ్టీ) ఆహారభద్రత అధికారులు లేకపోవడం వలన హోటళ్లలో కుళ్లిపోయినటువంటి ఆహార చెడు పదార్థాలు తినడం శుభ్రత లేనందున ప్రజల ఆరోగ్యాలు చెడిపోతున్నాయని అన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా తనిఖీలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సీఆర్‌ఓ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఇర్ఫాన్, వైస్ ప్రెసిడెంట్, రామడుగుల మల్లేష్, ఉమ్మడి జిల్లా కార్యదర్శి చాంద్, డిప్యూటీ సెక్రటరీ చింతల సురేందర్, ఆర్గనైజేషన్ సెక్రటరీ పిట్ల వెంకటేష్, స్పోక్ పర్సన్ గోలి శివ, సెక్రటరీ హేమావతి, రమ, స్వప్న ఉన్నారు.

రోగులకు పండ్ల పంపిణీ

నవతెలంగాణ-నార్నూర్



మండలంలోని ఏంపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ యువ నాయకుడు కొట్నాక్ దేవిదాస్ తన 24వ పుట్టినరోజును పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సిబ్బంది ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సురేష్, సచిన్, విజయ్, శీను, కేశవ్ ఉన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలను మరువద్దు

- ప్రతి దండారీ ఉత్సవాలకు రూ.15 వేలు మంజూరు
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నవతెలంగాణ-సిరికొండ

తరతరాలుగా ఆచరిస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను మరువద్దని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మండలంలోని సాత్మోరి, బోరింగ్‌గూడా గ్రామాలలో దండారీ ఉత్సవాలలో పాల్గొన్నారు. ముందుగా దేవతలకు పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవని అన్నారు. ప్రకృతిని దైవంగా భావించి, పూజలు చేయడం తరాలుగా వస్తున్న ఆనవాయితని పేర్కొన్నారు. దండారీ ఉత్సవాలలో డీజేలు పెట్టొద్దని సూచించారు. ఆకాడి పండుగ నుంచి మొదలుకొని దీపావళి పండుగ వరకు ఆదివాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ దండారీ ఉత్సవాలు అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దండారీ ఉత్సవాలకు రూ.1కోటి 50 లక్షలు మంజూరు చేసిందని అన్నారు. ఐటీడీఏ పరిధిలోని వెయ్యి గ్రామాల్లో ప్రతి దండారీకి రూ.15వేల చొప్పున అందిస్తామన్నారు. దండారీ ఉత్సవాలకు నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కకి ఆదివాసీల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.


నిర్మల్ మున్సిపల్ కమిషనర్‌గా ఖమర్ అహ్మద్



నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

నిర్మల్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఖమర్ అహ్మద్‌ను మంగళవారం కౌన్సిలర్లు తౌహీద్ ఉద్దీన్, మహమ్మద్ రఫీలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పూల మొక్కను అందజేసి శు భకాంక్షలు తెలిపారు

రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌లో జిల్లాకు మూడో స్థానం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జాతీయస్థాయి పోటీల్లో భాగంగా తెలంగాణ విద్యా పరిశోధక మండలి నిర్వహించిన రాష్ట్రస్థాయి సెమినార్‌లో ఆదిలాబాద్ జిల్లాకు మూడో స్థానం దక్కింది. కృత్రిమ మేధస్సు సామర్థ్యాలు, సందేహాలు' అనే అంశంపై హైదరాబాద్‌లోని ఎస్‌సీఈఆర్టీ మంగళవారం జరిగిన సెమినార్‌లో అన్ని జిల్లాల నుంచి విద్యార్థులు పాల్గొని, తమ ప్రతిభ పాటవాలు ప్రదర్శించారు. పోటీల్లో పట్టణంలోని కాన్వెంట్ పాఠశాలకు చెందిన విద్యార్థిని లుండే వృందా సాన్వి మూడో స్థానంలో నిలిచి అవార్డు అందుకుంది. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థినికి, గైడ్ టీచర్ సారిక దేశ్ పాండేకు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత, జిల్లా సైన్స్ అధికారి రఘు రమణ, జిల్లా సహాయ సైన్స్ అధికారి ఆరె భాస్కర్ అభినందించారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

క్రీడాల్లో గెలుపోటముల కంటే అందులో పాల్గొనడమే ముఖ్యమని ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని చాందా(టి) సమీపంలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో అండర్-14, 17 అథ్లెటిక్స్ జిల్లాస్థాయి ఎంపిక పోటీలను నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ముందుగా ఎస్జీఎఫ్ కార్యదర్శి కాంతారావుతో పాటు ఇతరులను సత్కరించారు. ఈ సందర్భంగా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఆదిలాబాద్ వెనకబడిన జిల్లా కాదని, ఆటల ద్వారా ముందు స్థానంలో నిలిపేలా క్రీడాకారులు తమ ప్రతిభను చాటాలన్నారు. ఆటల్లో పాల్గొనడంతో నైపుణ్యాలు మెరుగు పడడంతో పాటు క్రమశిక్షణ, ఎదుటి వారి ఆట విధానం, ప్రాక్టీస్ వంటివి తెలుస్తాయాన్నారు. ఇప్పటి వరకు 9సార్లు చాంపియన్‌గా ఆదిలాబాద్ నిలిచిందన్నారు. ఇక ముందు కూడా చాంపియన్‌గా నిలిపేలా క్రీడాకారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన క్రీడాల అభివృద్ధి అధికారి పార్థసారధి, పేట సంఘం కార్యర్శి స్వామి, రాజేష్, హరిచరణ్, రాష్ట్రపాల్, రాకేష్ పాల్గొన్నారు.



వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

- జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ తెలిపారు. జిల్లాలోని సిర్పూర్‌లో జరిగిన సంఘటన నేపథ్యంలో తన కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిర్పూర్ రేంజ్ పరిధిలో వన్యప్రాణులను వేటాడుతున్న ఎనిమిది మందిని గుర్తించినట్లు తెలిపారు. వీరిలో ఏడుగురిని అదుపులోకి తీసుకోగా, ఒకరు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రధాన నిందితుడిగా గుర్తించిన దీపక్ ఠాకూర్ ఇంట్లో అడవి పంది మాంసాన్ని గుర్తించామన్నారు. గతంలో కూడా వేటకు ప్రయత్నించినట్లు నిందితులు అంగీకరించారన్నారు. పంది తలను తన ఇంటి సమీప ప్రాంతాల్లో కాళ్లను మరోచోట కనుగొన్నట్లు వివరించారు. నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా తామే నేరం చేసినట్లు అంగీకరించారని తెలిపారు. సిర్పూర్ జడ్జి సమక్షంలో మంగళవారం ఉదయం నాలుగు గంటలకు ఏడుగురు నిందితులను రిమాండ్‌కు తరలించామన్నారు. వన్యప్రాణుల వేటా చట్టరీత్య నేరమని, వాటి సంరక్షణ కోసం అటవీ అధికారులు రాత్రిపూట ఎవరు కరెంటు వైర్లు వేయకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారని తెలుపుతూ దానికి సంబంధించిన ఫోటోలను దృశ్య మాధ్యమం ద్వారా చూపించారు. ఇదే విషయాన్ని కొంతమంది సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని అది సరైన విధానం కాదన్నారు. జంతువుల కోసం అమర్చిన వైర్ల ద్వారా వేర్వేరు ప్రాంతాల్లో 28 మంది మూడేండ్లలో మృత్యువాత పడ్డట్లు వివరించారు. అటవీ వన్యప్రాణుల సంరక్షణ తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎవరైనా వన్యప్రాణులకు హాని చేయడానికి ప్రయత్నిస్తే అటవీ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అటవీ అధికారులు ప్రస్తుతం చేస్తున్న సర్వే కేవలం ఆర్‌ఓఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చిన భూమి విస్తీర్ణం తెలుసుకోవడానికి మాత్రమేనని, దీని ద్వారా కేఎంఎల్ సాటిలైట్ రూపొందించడం సాధ్యమవుతుందన్నారు. ప్రజలు సర్వేకు సహకరించాలని కోరారు.

శాంతి విస్తరణకు బుద్ధుని బోధనలు అవసరం

- దమ్మచక్ర పరివర్తన దివస్‌లో వక్తలు
- జిల్లా కేంద్రంలో ఘనంగా 68వ వేడుకలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సమాజంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో శాంతి విస్తరణకు బుద్ధుని బోధనలు ఎంతో అవసరమని బౌద్ధ వక్తలు వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్ష భూమిలో 68వ దమ్మ చక్ర పరివర్తన దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లాతో పాటు మహారాష్ట్ర నుండి తరలివచ్చిన అంబేద్కర్ అనుయాయులతో భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ వద్ద గల విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం లుంబిని దీక్ష భూమిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అంబేద్కర్ 1956లో ఆరు లక్షల మందితో నాగపూర్‌లో తీసుకున్న బౌద్ధ దీక్షను పురస్కరించుకొని వేడుకలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. బుద్దుని బోధనలు ప్రతీ ఒక్కరికీ అచరణీయమన్నారు. బుద్దుని బోధనలతో ప్రపంచమంత శాంతి సౌభాగ్యంతో విరసిల్లుతుందని కొనియాడారు. బుద్దుడు 2500 సంవత్సరాల క్రితమే శాస్త్రీయ దృక్పథం, మానవతా దక్పథం, మానవ జీవితం సార్థకత గురించి బోధించి ఉన్నారని తెలిపారు.

ఆద్యంతం ఆకట్టుకున్న వేడుకలు

దమ్మ చక్ర పరివర్తన దివస్‌లో భాగంగా జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్ష భూమిలో పంచశీల జెండా ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ పై రాసిన పాటలపై చిన్నారులు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారితో సమతా సైనిక్ దళ్ నిర్వహించారు. అనంతరం రాత్రిపూట కావాలి కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జై భీం సేనా అధ్యక్షులు వినోద్ జాడే, సభ్యులు అశోక్ జాడే, అనిల్ దుర్గే, రవిదాస్, అతిష్, ప్రమోద్, సుధాకర్, అజిత్, భీంరావ్, బాపురావ్, టీకానంద్, గౌతమ్, సురేష్, శ్రీకాంత్, జగదీష్, వెంకటేష్, మిలింద్, ధమ్మ రతన్, జనార్ధన్, సెంటర్ కమిటీ, లుంబిని దీక్ష భూమి కమిటీ సభ్యులు, బౌద్ధులు, ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీపీఎఫ్ రుణాలు వెంటనే విడుదల చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్ రుణాలు వెంటనే విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శాంతి కుమారి, ఇందురావు డిమాండ్ చేశారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అవినీతికి పాల్పడుతూ జీపీఎఫ్ నిధులు మంజూరు చేయడం సరికాదన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న జీపీఎఫ్ డబ్బులు లోన్ పెట్టిన ఇంతవరకు విడుదల చేయటం లేదని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో తాము ఎదుర్కొన్న ఇబ్బందులు కొత్త ప్రభుత్వం హయాంలో తీరుతాయని ఆశించామని అది జరగడం లేదన్నారు. ఎన్నో ఏండ్లు ఎదురుచూస్తున్న వారికి లోన్ మంజూరు చేయకుండా తాజాగా దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరు చేశారని ఆరోపించారు. దీంతో అసలైన వారు ఇబ్బందులకు పడుతున్నారని, ఇలాగే వ్యవహరిస్తే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, రవికుమార్, ఉషన్న, హరీష్, దీపిక, గణేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

కల్వర్టు కాలువకు ఢీకొని ఒకరి మృతి



నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలోని ఆడేపెల్లి అటవీ ప్రాంతంలో మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం కల్వర్టు కాలువకు ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన మండలంలో జరిగింది. కుటుంబీకులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం..కాసిపేట మండలంలోని కోమటి చేను గ్రామానికి చెందిన జాడి రాజమల్లు(47) బాబాసాగర్ గ్రామం నుండి దీపావళి పండగ సందర్భంగా కూతురు, అల్లుడిని ఇంటికి తీసుకెళ్లేందుకు వచ్చాడు. అల్లుడు, కుతూరు ఒక ద్విచక్ర వాహనంపై, జాడి రాజమల్లు ఒక ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలోనే ఆడేపల్లి అటవీ ప్రాంతంలోని మూల మలుపు వద్ద అదుపుతప్పి కల్వర్టు కాలువకు ఢీకొట్టాడు. దీంతో అక్కడిక్కడే మృతిచెందాడని తెలిపారు.

శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు

- ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ పటిష్ట చర్యలు తీసుకోవాలని ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వారిపై కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని హెడ్ క్వార్టర్స్‌లో అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బందితో క్రైమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్లలో పెట్రోలింగ్ వ్యవస్థను పెంచాలని అలాగే పెండింగ్ కేసులు లేకుండా చూడాలన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆరుగురు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో డీఎస్పీలు కరుణాకర్, రామానుజం, పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

జైనూర్ నిందితుడుపై పీడీ కేసు నమోదు

జైనూరు ఘటనలో నిందితుడు మగ్దూంపై పీడీ కేసు నమోదు చేసినట్లు ఎస్పీ డీవీ శ్రీనివాసరావు తెలిపారు. దీనికి సంబంధించి చర్లపల్లి జైలులో ధ్రువీకరణ పత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు. నేర నియంత్రణే తమ లక్ష్యమని దానికోసం పీడీ యాక్ట్ నమోదు చేయడానికి కూడా వెనకాడమని పేర్కొన్నారు.

పదోన్నతి బాధ్యత పెంచుతుంది

ఉద్యోగంలో పదోన్నతి బాధ్యతను పెంచుతుందని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు తెలిపారు. జిల్లాలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తూ ఏఎస్ఐగా పదోన్నతి పొందిన ఎండీ జాఫర్ సాదిక్, బి.రాజ్ కుమార్‌లను అభినందించారు. కార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ పెద్దన్న, ఆర్ఐ ఎంటీఓ అంజన్న పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో ఏఈఓల నిరసన



నవతెలంగాణ-ఆసిఫాబాద్

డీసీఎస్ సర్వే ఏఈఓలకు ఇవ్వడాన్ని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా మంగళవారం నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో ఏఈఓలు రైతు వేదికలు కింద కూర్చొని నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్ట్ అయిన డీసీఎస్ సర్వే దేశంలోని 11 రాష్ట్రాల్లో ప్రయివేట్ ఏజెన్సీలకు అప్పగించారన్నారు. దీనికిగాను ఏజెన్సీలకు బడ్జెట్ మంజూరు కూడా జరిగిందన్నారు. దీనికి విరుద్ధంగా రాష్ట్రంలో ఏఈఓలతో చేయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని దీనిని విరమించుకోవాలన్నారు. ఇదే విషయాన్ని మంత్రులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్న క్రమంలో రైతు బీమా పథకంలో అక్రమాలు చేశారంటూ 165 మందిని విధుల నుండి సస్పెండ్ చేశారని ఆరోపించారు. అసిస్టెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ తన వైఖరి మార్చుకొని విధుల నుండి సస్పెండ్ చేసిన వారిని తిరిగి తీసుకోవాలని, డీసీఎస్ సర్వే ప్రయివేట్ ఏజెన్సీలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఈఓలు చిరంజీవి, రాము పాల్గొన్నారు.

ఘనంగా ఆయుర్వేద దినోత్సవం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ధన్వంతరి జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం అడ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో 9వ ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎంహెచ్ఓ తుకారాం భట్ హాజరై మాట్లాడుతూ ఆయుర్వేదం అత్యంత పురాతనమైన వైద్యమన్నారు. సాంకేతికత అభివృద్ధి చెందని కాలంలో ఎన్నో రకాల రోగాల నివారణకు ఆయుర్వేదం అండగా నిలిచిందన్నారు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడ ఆయుర్వేద ఆస్పత్రి వైద్యాధికారులు డాక్టర్ శిల్ప, డాక్టర్ వనిత, ఆయుష్ సిబ్బంది శంకర్, గౌతమి, రజిత, మల్లేశ్వరి, తార, మధురం నాగరాజు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో

జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం భవనంలో ఆసిఫాబాద్ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మహర్షి ధన్వంతరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూపునర్ రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు కుదురుపాక సిద్దేశ్వర, ప్రధాన కార్యదర్శి జూలూరి సుభాష్, జూలూరి సత్యనారాయణ జిల్లా సలహాదారులు, జూలూరి శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు, ఎనగందుల సందీప్ పట్టణ అధ్యక్షులు, పట్టణ ఉపాధ్యక్షులు కుదురుపాక దీపక్, నాయి బ్రాహ్మణ సేవా సంఘ సభ్యులు సోన్నాయిల ఉమేందర్, సొన్నాయిల అరవింద్, కత్తుల గంగయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా రైతు అధ్యక్షుడు వైరాగడే మారుతి పటేల్, జిల్లా మాలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగోశే శంకర్, డాక్టర్ బలరాం పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

నవతెలంగాణ-కాగజ్‌నగర్



కాగజ్‌నగర్ మండలం భట్టుపెల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. గోదావరిఖనికి చెందిన ఆవుల యశ్వంత్ జయంతిని పురస్కరించుకొని అతని తల్లిదండ్రులు రవి-పద్మలు ఈ ప్యాడ్‌లను పంపిణీ చేశారు. 90 మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు కొమ్ము లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మల్లీశ్వరి, జెడ్పీహెచ్ఎస్ సీనియర్ ఉపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, శాంతికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఆదర్శ విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పాఠశాల క్రీడ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-19 నెట్ బాల్ జోనల్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పోటీలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కళ్యాణి మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దుర్గం మహేశ్వర్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ బాబురావు, అథ్లెటిక్ సెక్రటరీ సట్ల శంకర్, ఫిజికల్ డైరెక్టర్ బి.తిరుపతి, హరీష్, పీఈటీలు, సీహెచ్.ఏడుకొండలు, ప్రభాకర్, సాఫ్ట్ బేస్ బాల్ సెక్రటరీ గురువేందర్, స్వప్న, నాగరాణి, రజిత పాల్గొన్నారు.

గిరిజన విద్యాభివృద్ధికి కృషి చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న విద్యాసంస్థల్లో విద్యాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని రమాదేవి తెలిపారు. జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఏసీఎంఓ ఉద్ధవ్‌తో కలిసి జిల్లాలోని స్కూల్ కాంప్లెక్స్ ఎస్‌సీఆర్‌సీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. గిరిజన విద్యార్థుల విద్యా వికాసానికి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు కచ్చితంగా పాఠశాల సమయసారిని పాటించాలన్నారు. కృత్యాధార బోధన ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యం పెంచే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలకు వచ్చే నిధుల సక్రమ వినియోగానికి చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల వాతావరణం ఆహ్లాదంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులకు కనీస ఆంగ్ల సామర్థ్యాలు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లాలోని స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉన్నతికి కృషి చేయాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్



ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల ఉన్నతికి కృషి చేయాలని జిల్లా ఇన్‌చార్జి విద్యాధికారి ఉదయ్‌బాబు అన్నారు. కాగజ్‌నగర్ మండలం రాస్పెల్లి కాంపెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల్లో పని చేస్తున్న 16 మంది ఉపాధ్యాయులు ఇటీవల బదిలీలు కాగా వారికి మంగళవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. దీనికి హాజరైన ఉదయ్‌బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని సూచించారు. పాఠశాల విద్యలో గ్రామస్తులను కూడా భాగస్వాములు చేయాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బడుగు, బలహీనవర్గాల పిల్లలను ఉన్నత స్థానాలకు చేర్చే విధంగా తమ కృషి ఉంటుందన్నారు. అనంతరం నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులతో పాటు బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

నవతెలంగాణ-కుభీర్



కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని మార్కెటింగ్‌శాఖ అధికారి డీఎం శ్రీనివాస్ అధికారులకు సూచించారు. మంగళవారం కుభీర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్క్‌ఫెడ్ ద్వారా చేపడుతున్న సోయా కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏరోజు వచ్చిన ధాన్యాన్ని ఆ రోజే తూకం వేసి తీసుకోవాలని సూచించారు. కొనుగోలు నిలిపివేసే ముందు ఒకరోజు రైతులకు సమాచారం అందించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వ్యవసాయ మార్కెట్ కార్యదర్శ గంగన్న, పీఏసీఎస్ సీఈఓ క్రాంతి కుమార్, రైతులు ఉన్నారు.

సర్వేలను పకడ్బందీగా నిర్వహించాలి





నవతెలంగాణ-నిర్మల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ, కుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం వివిధ జిల్లాల నుంచి పలువురు మంత్రులతో కలిసి హైదరాబాద్‌లోని సెక్రటేరియట్ నుంచి జిల్లాల కలెక్టర్లతో సమగ్ర ఇంటింటి సర్వేపై ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడారు. సమగ్ర సామాజిక, ఆర్థిక, కుటుంబ సర్వేకు సంబంధించి విధివిధానాలను అధికారులకు తెలియజేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోవు ఈ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. సర్వే నిర్వహణకు సంబంధించి ఇప్పటికే జిల్లాకు ఐదుగురు చొప్పున అధికారులతో 240 మంది అధికారులకు హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో శిక్షణను ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులకు శిక్షణలు నిర్వహించాలన్నారు. సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన కుటుంబాల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, నమోదు చేసే వివరాలు ఖచ్చితత్వంతో సమయానుసారంగా పూర్తి చేయాలన్నారు. ప్రతి ఎన్యుమరేటరు 150 నుంచి 175 కుటుంబాల సర్వేను నిర్వహించాలన్నారు. సూపర్‌వైజర్లందరూ ఎన్యుమరేటర్లు నిర్వహించిన సర్వేలోని 10 శాతం సర్వే వివరాలను ర్యాండమ్‌గా పరిశీలించాలన్నారు. ఈ సూపర్‌వైజర్లందరూ ఎన్యుమరేటర్ల సర్వే తీరును పర్యవేక్షించాలని ఆదేశించారు. సర్వేకు సంబంధించి జిల్లాలోని స్థానిక సంస్థల లేదా రెవెన్యూ అదనపు కలెక్టర్లను నోడల్ అధికారులుగా నియమించాలన్నారు. రోజువారీగా నిర్వహించిన సర్వే వివరాలను ఎప్పటికప్పుడు ప్రణాళిక శాఖకు అందజేయాలన్నారు. సర్వే కోసమై ప్రజలంతా వారి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ధరణి పట్టా పాస్ పుస్తకాలు అందుబాటులో ఉంచుకునే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. అంతకముందు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను, అధికారులను ఆదేశించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి సర్వేను నిర్వహించాలన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తంకుమార్, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వర్‌రావు, శ్రీధర్ బాబు, సీతక్కలు మాట్లాడుతూ సమగ్ర సామాజిక, విద్య, ఉద్యోగ, ఆర్థిక రాజకీయ కుటుంబ సర్వేను ఎలాంటి తప్పులు, లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో సమగ్ర సామాజిక, ఆర్థిక కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వచ్చేనెల ఒకటో తేదీ నుంచి జిల్లాలో ఈ సర్వేను ప్రారంభించబోతున్నట్టు తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా అధికారులకు శిక్షణ నిర్వహిస్తామని, అనంతరం మండల స్థాయి అధికారులకు శిక్షణను ఇవ్వాలని తెలిపారు. సర్వే పూర్తయిన ప్రతి ఇంటికి ప్రభుత్వం అందజేసిన స్టిక్కర్లను అతికించాలని సూచించారు. సర్వేను నిర్వహించడమే కాకుండా, సర్వే వివరాల డాటాను నమోదు చేయునప్పుడు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్‌లు, ప్రణాళిక అధికారి జీవరత్నం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్ : సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్లకు ఉద్యేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. శిక్షణ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు అన్ని అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని అన్నారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే శిక్షణలోనే నివృత్తి చేసుకోవాలని, శిక్షణలో నేర్చుకున్న విషయాలను మండల స్థాయిలో ఎన్యుమరేటర్లకు తెలియజేయాలని చెప్పారు. సర్వే పారదర్శకంగా ఉండాలని, ఎలాంటి తప్పులు లేకుండా సర్వే పక్కగా చేయాలని, ఏ ఒక్క విషయం తప్పిపోకుండా అన్ని వివరాలు సేకరించాలని తెలిపారు. వివరాల సేకరణ అనంతరం డేటా ఎంట్రీ సైతం పక్కాగా నిర్వహించాలని చెప్పారు. సర్వే సందర్భంగా అన్ని వివరాలను ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలని తెలిపారు.

లిస్టింగ్ ప్రణాళికలను సిద్ధం చేయాలి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వే నవంబర్‌లో నిర్వహించడం జరుగుతుందని, సర్వే కోసం ఎన్యుమరేటర్ల బ్లాక్, హౌస్ లిస్టింగ్ ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. మండలల వారీగా ఎంపీడీఓలు, తహసీల్దార్లు ఎన్యుమరేటర్ల ఎంపికను పకడ్బందీగా నిర్వహించి, వారి వివరాలను బ్లాక్‌ల వారీగా అందజేయాలని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లను ఐడెంటిపై చేయాలన్నారు. సర్వే నిర్వహణ కోసం ఎన్యుమరేటర్లకు సంబంధించిన ప్రత్యేక శిక్షణను ట్రేనర్స్ ఆఫ్ ట్రేనర్స్ ద్వారా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సర్వే పనిని వేగంగా, విజయవంతంగా పూర్తి చేయడానికి ఎన్యుమరేటర్లను ఎంపిక చేయాలని, అవసరమైతే అదనంగా ఎన్యుమరేటర్లు కూడా సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రతి తహసీల్దార్, ఎంపీడీఓ దగ్గర గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల నివాస స్థలాల మ్యాప్‌లు, హౌస్ లిస్టింగ్ ఫార్మాట్, 57 ప్రశ్నల ఫార్మాట్, సర్వే పూర్తి అయిన ఇంటిపై అతికించు స్టిక్కర్ అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఈ సర్వే అన్ని ప్రభుత్వ పథకాల అమలులో కీలకపాత్ర పోషిస్తుందని, ఎటువంటి తప్పులు లేకుండా, పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాగా మాస్టర్ ట్రైనర్‌లు సర్వే ఏవిధంగా చేయాలన్నది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందరికి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలదేవి, ఆర్డీఓ వినోద్ కుమార్, జడ్పీ సీఈఓ జితేందర్ రెడ్డి, డీపీఓ శ్రీలత, మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, డీఎల్పీఓ, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ : సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల ఇతర అన్ని అంశాలపై నవంబర్ 6 నుండి ప్రభుత్వం చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో సూపర్‌వైజర్ల పాత్ర కీలకమైనదని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం సూపర్‌వైజర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆర్డీఓ లోకేశ్వర్ రావు, సీపీఓ కోటయ్య నాయక్‌లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 335 గ్రామపంచాయతీలు, 2 మున్సిపాలిటీలలో సర్వే ప్రక్రియకు 15 శాతం అదనంతో 1400 మంది ఎన్యుమరేటర్లు అవసరం ఉంటుందని, సమర్థులైన సిబ్బందిని గుర్తించి నియమించాలని తెలిపారు. నియమించబడిన ఎన్యుమరేటర్లకు మండల స్థాయిలో శిక్షణ పూర్తి చేయాలని, ప్రతి ఎన్యుమరేటర్ ప్రతి ఇంటికెళ్లి కుటుంబ సభ్యుల వ్యక్తిగత, కుటుంబ వివరాలు సేకరించాలని తెలిపారు. నవంబర్ 3వ తేదీలోగా ప్రతి ఇంటి యజమానుల జాబితా తయారు చేసుకోవాలని, జిల్లాలో 1,115 ఎన్యుమరేషన్ బ్లాక్‌లుగా విభజించడం జరుగుతుందని, 2011 జనాభా గణనలో ఉపయోగించిన మ్యాపుల సహాయం తీసుకోవాలని తెలిపారు. సర్వేలో వివరాల సేకరణ అనంతరం ఎన్యుమరేటర్లు అందించిన పూర్తి సమాచారాన్ని నిష్ణాతులైన డాటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్ణీత నమూనాలో వివరాలు నమోదు చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. తహసీల్దారులు, ఎంపీడీఓ, ఎంపీఓలు, ఎన్యుమరేటర్లు చేసే సర్వే ప్రక్రియను పర్యవేక్షించాలని, ప్రతి అంశంపై ఎన్యుమరేటర్లకు పూర్తి శిక్షణ అందించాలని తెలిపారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సర్వే ప్రక్రియపై శిక్షణ అందించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నస్పూర్ : సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ, కుల ఇతర అన్ని అంశాలపై ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, మండల గణాంక అధికారులుకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. మంత్రి మండలి నిర్ణయంతో రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టడం జరుగుతుందని, ఈ ప్రక్రియలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర బలహీన, అన్ని వర్గాల అభ్యున్నతికి సరైన నిర్ణయాలు తీసుకొని అవసరమైన ప్రణాళికలు తయారు చేసి అమలు చేసేందుకు సర్వే చేపట్టబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా గణాంక అధికారి సత్యం, ముఖ్య ప్రణాళిక అధికారి మహ్మద్ ఖాసీం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సర్వే ప్రక్రియలో పూర్తి వివరాలు సేకరించాలి.

ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా నియమించబడిన ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన కుటుంబాలకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వం అందించిన నిర్ణీత నమూనాలో స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సిబ్బందికి సర్వే నిర్వహణపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గణాంక అధికారి సత్యం, ముఖ్య ప్రణాళిక అధికారి మహ్మద్ ఖాసీం, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





మైనర్లపై లైంగికదాడి కేసులో జీవితఖైదు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

బెజ్జూరు మండలం బారెగూడ గ్రామానికి చెందిన ముగ్గురు మైనర్‌పై లైంగికదాడి చేసిన కేసులో అదే గ్రామానికి చెందిన టాక్రే ప్రకాష్‌కు జీవితఖైదు, కామ్రే గణేష్‌కు 10ఏండ్ల జైలు శిక్ష విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్ మంగళవారం తీర్పు చెప్పారు. ఏపీపీ జీవీఎస్ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం ముగ్గురు బాలికలు మంచిర్యాల జిల్లా తాండూరు కేజీబీవీలో విద్యనభ్యసిస్తున్నారు. 2018 సంక్రాంతి సెలవులకు ఇంటికి వచ్చి తిరిగి పాఠశాలకు జనవరి 22న ఆటోలో బయలుదేరి కాగజ్‌నగర్‌కు చేరుకున్నారు. బెజ్జూర్ నుంచి ఆటోలో వస్తున్న ముగ్గురు బాలికలను గమనించిన ప్రకాష్, గణేష్ మరో ఆటోలో వెంబడించారు. కాగజ్‌నగర్ బస్టాండులో ఉన్న బాలికల వద్దకు చేరుకొని మాయమాటలు చెప్పి నమ్మబలికించి త్రిశూల్ పహడ్ గుట్టపైకి తీసుకెళ్లి బాలికలపై నిందితులిద్దరు లైంగికదాడి చేశారు. దీంతో సదరు బాలికలు జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేయడంతో జనవరి 23న బెజ్జూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జీసీటు దాఖలు చేశారు. 18 మంది సాక్షులను విచారించిన అనంతరం నిందితులపై నేరం రుజువు కావడంతో టాక్రే ప్రకాష్‌కు జీవితఖైదు, కామ్రే గణేషు 10 ఏండ్ల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని, ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట విద్యార్థులతో కలిసి నాయకులు ధర్నా నిర్వహించారు. అంతకుముందు భారీగా ర్యాలీ నిర్వహించి, కలెక్టరేట్‌కు తరలివచ్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ రాజర్షిషాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అక్షయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల ఆందోళన నేపథ్యంలో హామీ ఇచ్చిందన్నారు. ఇప్పుడు దాని ఊసే తీయడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.7వేల 400 వందల కోట్లు బకాయిలున్నాయన్నారు. స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల కాక పేద విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం వీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అక్షయ్, నగర కార్యదర్శి కార్తీక్, నిఖిల్, మహేష్, సంజయ్, అధిత్య రుతిక్, సాయి, ఆశ్రిత, శ్రావణి పాల్గొన్నారు.

ప్రత్యేక విద్య ఉపాధ్యాయుల ధ్రువపత్రాల పరిశీలన



నవతెలంగాణ-ఆసిఫాబాద్

డీఎస్సీ నియామక ప్రక్రియలో భాగంగా జిల్లాలో ప్రత్యేక విద్య ఉపాధ్యాయులకు సంబంధించి ఖాళీగా ఉన్న 14 పోస్టులకు గాను ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ ప్రారంభమైంది. జిల్లా ఇన్‌చార్జి విద్యాధికారి ఉదయభాబు మాట్లాడుతూ జిల్లాలో 14 పోస్టులకు గాను 27 మందిని ఎంపిక చేశామన్నారు. దీనిలో మొదటి రోజు 20 మంది పరిశీలనకు హాజరయ్యారని, రెండో రోజు మిగతా ఏడు మంది హాజరుకానున్నట్లు వివరించారు. సర్టిఫికెట్ల పరిశీలన కోసం మొత్తం రెండు టీంలు పని చేస్తున్నట్లు తెలిపారు.

బాలికల పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అందంగా బతుకమ్మలను పేర్చి ఒక చోట చేర్చారు. సాంప్రదాయ దుస్తుల్లో వేడుకలకు విద్యార్థులు హాజరై బతుకమ్మల చుట్టూ తిరుగుతూ నృత్యాలు చేశారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి నృత్యాలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా తెలుగు, ఉర్దూ మీడియం విద్యార్థులు పాల్గొని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్‌రెడ్డి, ఉపాధ్యాయురాలు సంధ్య, రాజ్యలక్ష్మి, జ్యోతి, సులోచన, ప్రతిమ, సాధన, అరుణ, శైలజ, సరిత, సరాఖాతున్, సునీత, కవిత పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన సనాతన హిందూ ఉత్సవ సమితి సభ్యులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న సీవీఎన్ రాజును సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్ ఖత్రి మర్యాదాపూర్వకంగా కలిశారు. మంగళవారం ఆయన ఛాంబర్ కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో సమితి కార్యవర్గ సభ్యులు కందుల రవీందర్, రెనీకుంట రవీందర్, ఉదాడే సుభాష్ పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ట్రిపుల్ ఐటీ వీసీ

నవతెలంగాణ-ముధోల్

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డిని బాసర ట్రిపుల్ ఐటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకంతో ట్రిపుల్ ఐటీ వీసీగా అవకాశం కల్పించినందుకు సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రిపుల్ ఐటీ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని వీసీ కోరారు.

ఉచిత కంటి పరీక్షా శిబిరానికి స్పందన

నవతెలంగాణ-కాగజ్‌నగర్

పట్టణంలోని కిమ్స్ ఆస్పత్రిలో మంగళవారం శ్రీకొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీసు సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష శిబిరానికి స్పందన లభించింది. ఈ శిబిరానికి 27 మంది హాజరు కాగా 14 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వీరికి లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి సహకారంతో ఉచితంగా ఆపరేషన్లు చేయించనున్నట్లు సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్-అనిత తెలిపారు. ప్రతి మంగళవారం నిర్వహించే ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కొత్తపేట లయన్స్ క్లబ్ అధ్యక్షులు రతన్‌గైన్, కోశాధికారి రవికుమార్ వర్మ, సమీర్‌గుప్తా, అప్తామలజిస్ట్ వసీ, గోపి పాల్గొన్నారు.

ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

పట్టణంలోని ప్రజాలైఫ్‌కేర్ ఆస్పత్రిలో మంగళవారం ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 31 మందికి పరీక్షలు నిర్వహించగా, 19 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వీరికి విడతల వారీగా ఆపరేషన్లు చేయించనున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు.

కూలీ అదృశ్యం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన కూలీ చెన్నకేశవ గౌడ్ ఈ నెల 27 నుండి కనిపించడం లేదని టౌన్ సీఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు. కూలీ పని నిమిత్తం చెన్నకేశవగౌడ్ కాగజ్‌నగర్‌కు రాగా అతని మూడు రోజుల నుండి కనిపించడం లేదంటూ అతని సోదరుడు రామన్‌గౌడ్ ఫిర్యాదు ఇచ్చినట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 8712670507, 6281315676 నెంబర్‌లకు సమాచారం అందించాలని సూచించారు.

ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు

నవతెలంగాణ-నస్పూర్

మున్సిపాలిటీ పరిధిలోని ఆయుర్వేద ఆసుపత్రిలో ఆయుర్వేదిక్ జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ పద్మజ ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ధన్వంతరి చిత్రపటానికి పూలమాలవేసి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధన్వంతరి ఆయుర్వేద వైద్యానికి చేసిన సేవలను గుర్తు చేశారు. అందుకే ఆయన జన్మదినాన్ని ఆయుర్వేద దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. అనంతరం గర్భిణులకు ఆయుర్వేద వైద్యం, యోగాసనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పుష్పాంజలి, ఫార్మాసిస్ట్ కిషన్, మెడికల్ ఆఫీసర్ డా. సమత, యోగా నిపుణులు శైలజ, ప్రదీప్, ఐసిడిఎస్ కోఆర్డినేటర్ రజిత పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసులుగా విద్యార్థులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల ఎన్‌సిసి విద్యార్థులు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ వారి ఆధ్వర్యంలో దివాళీ విత్ మై భారత్‌లో భాగంగా పట్టణంలోని వివిధ ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ పోలీసులతో కలిసి విధులను నిర్వర్తించారు. ట్రాఫిక్ విధుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జై సింగ్ రాథోడ్‌ను కలిసి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అతిక్ బేగం, జిల్లా యువజన అధికారి సుశీల్ భడ్, ట్రాఫిక్ సిఐ బి.ప్రణయ్ కుమార్, ఎన్సిసి కేర్ టేకర్ చంద్రకాంత్, ఎన్ఎస్ఎస్ పిఓలు పృథ్వీరాజ్, యాకూబ్ అలీ, క్యాడెట్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ట్రైకార్ సబ్సిడీ నిధులు విడుదల చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్ర వ్యాప్తంగా రూ.265కోట్ల పెండింగ్ ట్రైకార్ సబ్సిడీ నిధులను విడుదల చేసి కొత్త యాక్షన్ ప్లాన్ విడుదల చేయాలని ఆదివాసీ గిరిజన సమాఖ్య జిల్లా కన్వీనర్ మెస్రం భాస్కర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 32,122 లబ్ధిదారులకు 265కోట్లు పెండింగ్‌లో ఉన్న ట్రైకార్ సబ్సిడీ రుణాలను లబ్ధిదారులకు విడుదల చేసి నూతన యాక్షన్ ప్లాన్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ ఏవోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ గెడం పొచ్చిరాం, చాహకటి కిరణ్, మడావి అనిల్, సాయి, మహేష్, సునీల్, సందీప్ పాల్గొన్నారు.

పూనగూడలో మాలేబోరేగామ దండారీ

నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని పూనగూడ గ్రామానికి ఆదిలాబాద్ రూరల్ మాలేబోరిగామ దండారీ మంగళవారం చేరుకొని దండారీ గుస్సాడీ నృత్యాలు చేశారు. రెండు గ్రామాల గుస్సాడీలు పోటాపోటీగా వివిధ రకాల నృత్యాలను చేశారు. ఈ సందర్భంగా మండల గిరిజన నాయకుడు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ మాలేబోరిగామ గుస్సాడీలు అతిథిలుగా రావడం దీపావళి పండుగా రోజులకు ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి మర్యాదలు ఇచ్చి పుచ్చుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు, పటేల్ కుమ్ర గంగాధర్, మహాజన్ సిడం లక్ష్మణ్, కుమ్ర బాస్కర్, కోవ భీంరావు, సిడం జ్యోతిరాం, కుమ్ర చత్రపతి, కుమ్ర శంకర్ గ్రామస్తులు యువకులు, పాల్గొన్నారు.